# ఈరోజు తెలంగాణ
ప్రజల ఆయుధం..



**విలేకరులు కావలెను**

ఈరోజు తెలంగాణ పేపర్లో పనిచేయుటకు విలేకరులు కావలెను. మండల. జిల్లా. వారీగా కావాలి ఆసక్తిగలవారు నెంబర్కు ఫోన్ చేయగలరు


ఫోన్ నెంబర్ : 8008836669



పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : టి రామకృష్ణ సంపుటి : 01 సంచిక : 103 సోమవారం 05-5-2025


# 'మిస్ వరల్డ్'తో ప్రపంచ పర్యాటకంలో తెలంగాణ

హైదరాబాద్: హైదరాబాద్ వేదికగా జరిగే భారీ ఈవెంట్ 'మిస్ వరల్డ్' పోటీలకు తెలంగాణ ప్రభుత్వం ఆతిథ్యం ఇవ్వడం వెనుక బహుముఖ ప్రణాళికను రూపొందించింది. తెలంగాణలో ఉన్న అద్భుత చారిత్రక, సాంస్కృతిక, పర్యాటకం గురించి ప్రపంచ దేశాలకు తెలియజెప్పడమే కాకుండా విదేశీ పర్యాటకులను పెద్ద ఎత్తున ఆకర్షించే లక్ష్యంతో మిస్ వరల్డ్ వేడుకకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక రచించింది. ఎంతో చారిత్రక నేపథ్యం కలిగిన తెలంగాణను దేశంలో ప్రధాన పర్యాటక గమ్యస్థానంగా రూపుదిద్దడం, పర్యాటక రంగంలో రూ.15 వేల కోట్ల పెట్టుబడుల్ని ఆకర్షించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే తెలంగాణ తొలి టూరిజం పాలసీనీ రూపొందించింది.



- ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ పర్యాటకానికి విశేష ప్రచారం
- విదేశీ పర్యాటకులను పెద్ద ఎత్తున ఆకర్షించనున్న తెలంగాణ పర్యాటకం పెట్టుబడులకు ఊతమివ్వనున్న 'మిస్‌వరల్డ్'
- బహుముఖ ప్రణాళికతో రాష్ట్ర ప్రభుత్వం సర్వం సిద్ధం

ఈ నూతన పర్యాటక పాలసీని విశ్వవ్యాప్తం చేసేందుకు మిస్ వరల్డ్ పోటీలను సరైన వేదికగా తెలంగాణ సర్కార్ ఉపయోగించుకుంటుంది. తద్వారా భవిష్యత్తులో విదేశీ పర్యాటకుల సంఖ్యను మరింత పెంచుకోవడమే కాకుండా రాష్ట్రానికి పెద్ద ఎత్తున ఆదాయాన్ని ఆర్జించేందుకు ప్రణాళికలు అమలు చేస్తోంది. ఇక ఉపాధి అవకాశాలు పర్యాటక రంగం అభివృద్ధి చెందే కొద్దీ విపరీతంగా పెరిగే అవకాశం ఉండడంతో ఈ రంగాన్ని బలోపేతం చేసేందుకు అందివచ్చిన అవకాశంగా 'మిస్ వరల్డ్' పోటీలు వేదిక అవుతున్నాయి. ఇలా బహుముఖ కార్యాచరణతో చేపట్టే అందగత్తెల పోటీలకు భారీ ఏర్పాట్లు

మిగతా 2లో



# పార్టీ తప్పిదాలకు నాది బాధ్యత

- 1984లో సిక్కులపై దాడుల ఉదంతం
- కాంగ్రెస్ ఎంపి రాహుల్ వెల్లడి
- ఇప్పుడు సిక్కు సమాజంతో సయోధ్య

**న్యూఢిల్లీ :** గతంలో వివిధ దశల్లో కాంగ్రెస్ పార్టీ చేసిన చారిత్రక తప్పిదాలతో తనకు సంబంధం లేదని పార్టీ నేత , ఎంపి రాహుల్ గాంధీ చెప్పారు. తప్పులు దొర్లాయి. తాను ఇవి జరిగినప్పుడు ఏ హోదాలోనూ పార్టీలో లేనని, అయితే పార్టీ నేతగా ఇప్పుడు ఈ తప్పిదాలకు తాను బాధ్యత తీసుకుంటానని ఆయన చెప్పారు. 1984లో ఇందిరా గాంధీ హత్యానంతరం సిక్కులపై జరిగిన దాడుల గురించి అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. అప్పటి ఉదంతం తరువాత కాంగ్రెస్ పార్టీకి సిక్కు సమాజానికి మధ్య సంబంధాలు బెడిసికొట్టాయి. జరిగింది తప్పేనని రాహుల్ దాదాపుగా చెంపలేసుకున్నంత పనిచేశారు. గత నెల చివరిలో అమెరికాలోని బ్రౌన్ యూనివర్శిటీ సంబంధిత వాట్సన్ విభాగం ఆధ్వర్యంలో సిక్కుసోదరులతో ఆయన ఇష్టాగోష్టి నిర్వహించారు. ఈ క్రమంలో ఆయన వ్యాఖ్యలు ఇప్పుడు వెలుగులోకి వచ్చాయి. ప్రస్తుతం సంబంధిత ఇష్టాగోష్టి వీడియో యూట్యూబ్‌లో విడుదల అయింది. పార్టీకి ఘన చరిత్ర ఉంది అయితే జరిగిన తప్పులకు ఇప్పుడు బాధ్యత వహించడం కూడా తనకు సంతోషం కల్గిస్తోందని వివరించారు. కేవలం సారీ చెప్పడం

మిగతా 2లో


# మెట్రో చార్జీలకు రెక్కలు?



2లో


- చార్జీల పెంపుకు ఎల్ అండ్ టి ప్రతిపాదనలు
- మే రెండోవారం నుంచి పెంచిన చార్జీలు అమల్లోకి వచ్చే అవకాశం
- టికెట్ ధర రూ.10, ఉండగా గరిష్ఠ టికెట్ ధర రూ.60 గా ఉంది. గరిష్ఠ ధర రూ.75 వరకు పెరిగే అవకాశం

# పాకిస్థాన్‌కు భారత్ మరో షాక్.. 'బాగ్‌లిహార్' నుంచి నీటి సరఫరా నిలిపివేత



2లో

- ఇప్పటికే సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేసిన భారత్
- తాజాగా బాగ్‌లిహార్ ఆనకట్ట నుంచి పాక్‌కు నీటి సరఫరా బంద్
- పాక్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌కు ఇక్కడ నుంచి నిలిచిపోయిన నీటి సరఫరా
- అయితే, ఇది స్వల్పకాల చర్యగా పేర్కొన్న అధికారులు



# మీరు కోరుకున్నది జరుగుతుంది

- రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ భరోసా
- ప్రజలు కోరుకునేది ప్రధాని మోదీ నాయకత్వంలో జరుగుతుంది: రాజ్‌నాథ్ సింగ్
- భారత్‌పై దుష్ట దృష్టి సారించేవారికి గట్టిగా బుద్ధి చెప్పడం తన బాధ్యత అని వెల్లడి
- సరిహద్దు రక్షణకు సైన్యంతో కలిసి పనిచేస్తానని స్పష్టీకరణ పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో రక్షణ మంత్రి కీలక వ్యాఖ్యలు
- దేశ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే స్పందన ఉంటుందని పరోక్ష సూచన

2లో

# మేజర్ ప్రాజెక్టులలో పూడిక తీత పనులకు శ్రీకారం : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**కోదాడ :** రాష్ట్ర వ్యాప్తంగా మేజర్ ప్రాజెక్టులలో పూడిక తీత పనులకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. నీటి సామర్థ్యం పెంచేందుకే ప్రభుత్వం ఈ కార్యక్రమానికి అంకురార్పణ చుట్టిందని ఆయన వెల్లడించారు. జాతీయ కార్యక్రమంగా పూడిక తీత పనులు మొదలు పెట్టనున్నట్లు ఆయన తెలిపారు. కోదాడ నియోజకవర్గ కేంద్రంలోని స్థానిక శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతీ క్యాంప్ కార్యాలయంలో ఆయన నీటిపారుదల శాఖాధికారులతో నేడు ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ తేజ నందలాల్ పవార్, నీటిపారుదల శాఖా సి.ఇ రమేశ్ బాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నాగార్జునసాగర్, శ్రీరాంసాగర్ ప్రాజెక్టులలో

మిగతా 2లో

# ఆర్టీసీ కార్మికులతో చర్చలకు రెడీ : మంత్రి పొన్నం



**హుస్నాబాద్ :** ఆర్టీసీలో సమ్మె సైరన్ మోగించేందుకు కార్మికులు రెడీ అయ్యారు. ఈ నెల 07 నుంచి సమ్మెకు దిగనున్నట్లు ప్రకటించారు. నేపథ్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ కార్మికులతో చర్చలకు సిద్ధం అని తెలిపారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ బస్టాండు పరిసరాలను సందర్శించి, ప్రయాణికులతో ముచ్చటించారు. అనంతరం ఆర్టీసీ కండక్టర్, డ్రైవర్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలు ప్రభుత్వం దృష్టిలో ఉన్నాయని సమస్యల పరిష్కారం కోసం చొరవ తీసుకుంటామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగుతున్న సందర్భంలో

మిగతా 2లో



# కాంగ్రెస్ పాలనలో రైతు బీమా నిర్వీర్యం!

**హైదరాబాద్:** కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి బీఆర్ఎస్ హరీష్ రావు మండిపడ్డారు. రేవంత్ సర్కార్ నిర్లక్ష్య వైఖరి, రైతు కుటుంబాలకు శాపంగా మారుతుందన్నారు. రాష్ట్రంలో అసలు రైతు బీమా పథకం కొనసాగుతున్నదా? లేదా అటకెక్కించారా అనే అనుమానం కలుగుతుందన్నారు. ఏ కారణంతో అయినా, రైతు మరణిస్తే ఆ కుటుంబం రోడ్డున పడకుండా కాపాడుకోవాలనే ఉద్దేశ్యంతో కేసీఆర్ ప్రారంభించిన రైతు బీమా పథకాన్ని రేవత్ ప్రభుత్వం నిర్వీర్యం చేయడం దుర్మార్గమన్నారు. "ఫిబ్రవరి నెలలోనే చెల్లించాల్సిన రూ.775 కోట్ల ప్రీమియం మూడు నెలలుగా ప్రభుత్వం చెల్లించకపోవడం శోచనీయం. వానాకాలం రైతు బంధు ఎగ్గొట్టారు,

మిగతా 2లో

# 'మిస్ వరల్డ్'తో ప్రపంచ పర్యాటకంలో తెలంగాణ

జరుగుతున్నాయి.

**విదేశీ పర్యాటకుల సందర్శన రెట్టింపయ్యే అవకాశం**

మిస్ వరల్డ్ పోటీల కారణంగా తెలంగాణ రాష్ట్రాన్ని సందర్శించే విదేశీ పర్యాటకుల సంఖ్య గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది రెట్టింపు అయ్యే అవకాశం ఉందని రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఈ భారీ వేడుకలో పాల్గొనేందుకు 120 దేశాల ప్రతినిధులు హాజరయ్యే అవకాశం ఉంది. దీనికితోడు 150కి పైగా దేశాల్లో ప్రత్యక్ష ప్రసారం అయ్యే మిస్ వరల్ ఈవెంట్‌లో తెలంగాణకు ప్రపంచ వ్యాప్తంగా ప్రచారం కల్పించి తెలంగాణ పర్యాటక రంగాన్ని ప్రముఖంగా ప్రమోట్ చేసేందుకు తద్వారా ప్రపంచ పర్యాటకంలో తెలంగాణను ప్రముఖంగా నిలిపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. పెద్ద ఎత్తున విదేశీ పర్యాటకులను ఆకర్షించేలా ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తోంది. 2024లో తెలంగాణను 1,55,113 మంది విదేశీ పర్యాటకులు సందర్శించారు.

వీరి సంఖ్య ఈ ఏడాది రెట్టింపయ్యేందుకు మిస్ వరల్డ్ ఈవెంట్‌ను ఉపయోగించుకుంటోంది. పలు దేశాలకు చెందిన అందగత్తెలు ఒక్కొక్కరుగా హైదరాబాద్ నగరానికి చేరుకుంటున్నారు. వారందరికి స్థానిక సంప్రదాయ వస్త్రధారణలో ఉన్న నిర్వాహకులు శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఆహ్వానించి తీసుకువస్తున్నారు.

**ఆకర్షణీయంగా చారిత్రక ప్రదేశాలు**

'మిస్ వరల్డ్' పోటీలలో భాగంగా హైదరాబాద్, వరంగల్ వేయి స్తంభాల ఆలయం, ఖిలా వరంగల్, భద్రకాళి , రామప్ప, నాగార్జున సాగర్, పోచంపల్లి, పిల్లలమట్టి వృక్షం వంటి ప్రముఖ పర్యాటక ప్రదేశాలను 'మిస్ వరల్డ్' కంటెస్టెంట్‌లు సందర్శించేందుకు అవసరమైన షెడ్యూల్‌ను నిర్వాహకులు ఖరారు చేశారు. అన్నింటికీ మించి హైదరాబాద్‌కి తలమానికంగా ఉన్న చార్మినార్‌ను ఈ నెల 12న సందర్శించనున్నారు. హైదరాబాద్ సాంస్కృతిక వారసత్వ గొప్పదనం ప్రపంచానికి తెలియజేసేలా చార్మినార్, లాడ్ బజార్‌లలో మిస్ వరల్ కంటెస్టెంట్ లు 'హెరిటేజ్ వాక్ ' నిర్వహిస్తారు. ఇందుకు అనుగుణంగా అక్కడ శోభాయమానంగా ఆ ప్రాంతాన్ని తీర్చిదిద్దుతున్నారు. చారిత్రక వారసత్వానికి ప్రతిరూపంగా ఉన్న చౌమల్ల ప్యాలెస్‌ను సందర్శించి ఓల్డ్ సిటీ (పాతబస్తీ) ఘనమైన చరిత్ర, వారసత్వాన్ని ప్రపంచానికి తెలియజేస్తారు. చారిత్రక, ఆధ్యాత్మిక నగరం వరంగల్‌లోని వెయ్యి స్థంభాల గుడి, వరంగల్ పోర్ట్‌ను సందర్శిస్తారు. యునెస్కో వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప ఆలయంను సందర్శనతో పాటు కాకతీయులు యుద్ధ రంగానికి వెళ్లే ముందు ప్రదర్శించే పేరిణి నృత్యంను రామప్పలో తిలకిస్తారు. ఆధ్యాత్మిక టూరిజంలో భాగంగా యాదగిరిగుట్ట ఆలయాన్ని సంర్శనతో పాటు హ్యాండ్లూమ్ ఎక్స్పీరియన్సల్ టూర్‌లో భాగంగా పోచంపల్లిలో చేనేత వస్త్రాల తయారీని, ప్రదర్శనను ప్రత్యక్షంగా తిలకిస్తారు. మహబూబ్ నగర్‌లోని పిల్లలమర్రి వృక్షాన్ని, హైదరాబాదు నగరానికే ప్రత్యేక ఆకర్షణగా ఉన్న ఎక్స్పీరియం పార్కును సందర్శిస్తారు. దాదాపు 20 రోజుల పాటు జరిగే భారీ వేడుకలో ప్రతి రోజు ఏదో ఒక కార్యక్రమంలో కంటెస్టెంట్లు పాల్గొనేలా ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది.

**తెలంగాణ 'మల్టీ డైమెన్షనల్ టూరిజం హబ్'**

ఇలా రాష్ట్రంలో ఉన్న ప్రముఖ ప్రదేశాలను ప్రపంచ సుందరీమణులు సందర్శించడం వల్ల రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక, చారిత్రక, సాంస్కృతికి వారసత్వ ప్రదేశాల గురించి ప్రపంచ వ్యాప్తం కావడంతో తెలంగాణను ప్రపంచ పటంలో ఒక 'మల్టీడైమెన్షనల్ టూరిజం హబ్'గా నిలిపేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిశానిర్దేశంతో అధికారులు కొన్ని రోజులుగా శ్రమిస్తున్నారు. ఆయా ప్రదేశాలను విదేశీ పర్యాటకులను ఆకర్షించే విధంగా ఏర్పాట్లు చేశారు. మిస్ వరల్డ్ పోటీల నిర్వహణతో ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ పర్యాటక ప్రదేశాలకు విశేష ప్రచారం దక్కనుంది. తెలంగాణ సాంస్కృతిక వైభవం, చారిత్రక గాథలు, ఆధునిక అభివృద్ధి, పర్యాటక ప్రాముఖ్యతను ప్రపంచానికి తెలియజేసే అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు.

# మెట్రో చార్జీలకు రెక్కలు?

**హైదరాబాద్ :** త్వరలోనే హైదరాబాద్ మెట్రో రైలు ఛార్జీలు పెరగబోతున్నాయి. మే రెండోవారం నుంచి పెంచిన ఛార్జీలు అమల్లోకి వచ్చే అవకాశం ఉందని మెట్రో వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ఎల్ అండ్ టి ఛైర్మన్ విదేశీ పర్యటనలో ఉన్నందున ఆయన వచ్చేవారం తిరిగి రానున్నట్లు , ఆయన రాగానే ఛార్జీల పెంపుపై స్పష్టత వస్తుందని భావిస్తున్నారు. అదనంగా ఛార్జీలు పెంచబోతున్నట్లు ఇప్పటికే మెట్రో నిర్వాహణ సంస్థలు రాష్ట్ర ప్రభుత్వానికి లేఖలు రాసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం మెట్రోలో కనిష్ఠ టికెట్ ధర రూ.10, ఉండగా గరిష్ఠ టికెట్ ధర రూ.60 గా ఉంది. గరిష్ఠ ధర రూ.75 వరకు పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం మెట్రో ఆపరేషన్స్, మాల్స్‌అద్దెలు, ప్రకటనల ద్వారా ఏటా రూ. 1500 కోట్ల వరకు ఆదాయం మెట్రోకు సమకూరుతోంది.

మెట్రో నిర్వహణ, బ్యాంకు రుణాలపై వడ్డీ చెల్లింపులు తదితర ఖర్చులన్నీ కలిపి రూ.2 వేల కోట్ల వరకు వ్యయం అవుతోందని హైదరాబాద్ మెట్రో వర్గాలు చెబుతున్నాయి. కాగా గత ఆర్థిక సంవత్సరం ముగిసే వరకు రూ.6,500 కోట్ల నష్టం వచ్చినట్లు హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ వర్గాలు పేర్కొన్నాయి. స్టేషన్లు, ప్రకటనలు, మాల్స్‌లో రిటైల్ స్పేస్ లీజ్‌తో ఆదాయ మార్గాలను మెరుగుపర్చుకోవడానికి సంస్థ నిరంతర ప్రయత్నాలు చేస్తున్నా ఆశించినంతగా ఫలితాలు ఉండటం లేదు.

ప్రతి సంవత్సరం నష్టాలు పెరుగుతుండటం, ఇటీవల బెంగళూరులో మెట్రో ఛార్జీలు 44 శాతం పెరగడంతో హైదరాబాద్ మెట్రో సైతం ఛార్జీల పెంపు కసరత్తు మొదలు పెట్టింది. ప్రస్తుతం కనిష్ఠ ఛార్జీ రూ.10. గరిష్ఠంగా ఛారీలు రూ.60 ఉన్నాయి. దీనిపై ఎంత పెంచితే వినియోగదారులు భరించగలుగుతారు? ఎప్పుడు పెంచాలి? మొదట పెంచి ఆ తర్వాత తగ్గించాలా? ఇలా పలు కోణాల్లో మెట్రో సంస్థ యోచిస్తోంది. ఇప్పటికే రూ.59తో ఉన్న హాలిడే సేవర్ కార్డును కూడా రద్దు చేసింది. హైదరాబాద్ మెట్రో వేలాది మంది ఉద్యోగులకు, విద్యార్థులకు ఎంతో సౌకర్యంగా ఉంటుంది. ఈ మెట్రోలో ప్రతి రోజు లక్షలాది మంది ప్రజలు ప్రయాణిస్తూ.. సులువుగా వారి గమ్యస్థానాలకు చేరుకుంటున్నారు. అయితే గత కొంతకాలంగా ఎల్ అండ్ టి సంస్థ నష్టాల్లో కొనసాగుతోంది. ముఖ్యంగా కరోనా సమయంలో ఈ సంస్థకు భారీగా నష్టాలు వచ్చాయి. కాగా ఈ నష్టాల నుంచి గట్టెక్కేందుకు చార్జీల పెంపుకు అనుమతి కోరుతూ నాటి ప్రభుత్వం వద్దకు వెళ్లగా అనుమతి లభించలేదని తాజాగా ఈ నష్టాలు కొనసాగుతుండటంతో మరోసారి ఛార్జీల పెంపుపై తెలంగాణ ప్రభుత్వానికి నివేదికలు అందజేసినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఒకవేళ ప్రభుత్వం నుంచి అనుమతులు పొందితే మే రెండో వారం నుంచి మెట్రో చార్జీల పెంపు అమల్లోకి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నిర్ణయంతో సామాన్య ప్రయాణికులపై భారం పడే అవకాశం ఉంది.



## ఏకంగా 15 గంటల పాటు ప్రెస్ మీట్... మాల్దీవుల అధ్యక్షుడి ప్రపంచ రికార్డ్

- రం ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం సందర్భంగా ముయిజ్జు ప్రెస్ మీట్

- గతంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ పేరిట రికార్డు

- 2019లో 14 గంటల పాటు విలేకరులతో సమావేశమైన జెలెన్ స్కీ

-ఇప్పుడా రికార్డును బద్దలు కొట్టిన మాల్దీవుల అధ్యక్షుడు

ప్రపంచంలోనే అత్యంత సుదీర్ఘ విలేకరుల సమావేశం నిర్వహించిన దేశాధినేతగా మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు సరికొత్త రికార్డు సృష్టించారు. జరిగిన ఈ మారథాన్ సమావేశం దాదాపు 15 గంటల పాటు నిర్విరామంగా కొనసాగింది. ఈ అరుదైన ఘనత సాధించిన తొలి ప్రపంచ నేతగా ఆయన నిలిచారు.

ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ఈ సమావేశం, మధ్యలో ప్రార్థనల కోసం స్వల్ప విరామాలు మినహా ఏకధాటిగా సాగిందని అధ్యక్ష కార్యాలయ వర్గాలు తెలిపాయి. మొత్తం 14 గంటల 54 నిమిషాల పాటు అధ్యక్షుడు ముయిజ్జు విలేకరులతో మాట్లాడారని వారు పేర్కొన్నారు. ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ సుదీర్ఘ సమయంలో ఎక్కువ భాగం అధ్యక్షుడు వివిధ మీడియా సంస్థల ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు ఓపికగా సమాధానాలు ఇచ్చారని అధికారిక వర్గాలు వివరించాయి.

ఈ మారథాన్ ప్రెస్ కాన్ఫరెన్స్‌తో, గతంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ పేరిట ఉన్న రికార్డును ముయిజ్జు అధిగమించినట్లు మాల్దీవుల అధ్యక్ష కార్యాలయం అధికారికంగా ప్రకటించింది. 2019 అక్టోబర్‌లో జెలెన్‌స్కీ ఏకంగా 14 గంటల పాటు విలేకరులతో సమావేశమై అప్పటి ప్రపంచ రికార్డును నెలకొల్పారు. ఇప్పుడు ముయిజ్జు ఆ రికార్డును తిరగరాశారు.

మాల్దీవుల అధ్యక్షులు ఇలాంటి వినూత్న కార్యక్రమాలతో ప్రపంచ దృష్టిని ఆకర్షించడం ఇదే మొదటిసారి కాదు.

2009లో అప్పటి అధ్యక్షుడు మొహమ్మద్ నషీద్, గ్లోబల్ వార్మింగ్ వల్ల సముద్ర మట్టాలు పెరిగి తమ దేశానికి పొంచి ఉన్న ముప్పును ప్రపంచానికి తెలియజేసేందుకు హిందూ మహాసముద్రం అడుగున మంత్రివర్గ సమావేశం నిర్వహించి సంచలనం సృష్టించారు. తాజాగా ముయిజ్జు సుదీర్ఘ ప్రెస్ మీట్‌తో మరోసారి మాల్దీవులు వార్తల్లో నిలిచాయి.

# మావోయిస్టులతో మాటల్లేవ్: తేల్చి చెప్పిన బండి సంజయ్

- మావోయిస్టులతో చర్చల ప్రసక్తే లేదన్న కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్
- ఆపరేషన్ కగార్‌పై కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గదని స్పష్టీకరణ
- తుపాకీ వీడితేనే మావోలతో చర్చలు సాధ్యమంటున్న తేల్చిచెప్పిన కేంద్రం



దేశంలో మావోయిస్టుల ఏరివేతకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ కగార్' ను నిలిపివేయాలంటూ కొన్ని రాజకీయ పక్షాలు, పౌర సమాజం నుంచి డిమాండ్లు వస్తున్న వేళ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. మావోయిస్టులతో ఎలాంటి చర్చలు జరిపే ప్రసక్తే లేదని ఆయన కుండబద్దలు కొట్టారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల ఈ ఆపరేషన్‌పై స్పందించిన తర్వాత నెలకొన్న రాజకీయ చర్చల నేపథ్యంలో బండి సంజయ్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. కరీంనగర్‌లోని కొత్తపల్లిలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న బండి సంజయ్ కుమార్, ఆపరేషన్ కగార్ మరియు మావోయిస్టులతో చర్చల అంశంపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని స్పష్టం చేశారు. "తుపాకీ చేతపట్టి అమాయకులను పొట్టనపెట్టుకున్నవాళ్లతో చర్చలు ఉండవు. వారితో మాటలు లేవు... మాట్లాడుకోవడాలు లేవు" అని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. మావోయిస్టులను చట్టవిరుద్ధ సంస్థగా ప్రకటించిందే కాంగ్రెస్ పార్టీ అని ఆయన గుర్తు చేశారు.

నక్సల్స్ హింసాత్మక చర్యల వల్ల ఎంతో మంది రాజకీయ నాయకులు, అమాయక గిరిజనులు ప్రాణాలు కోల్పోయారని బండి సంజయ్ ఆవేదన వ్యక్తం చేశారు. "కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ సహా ఎన్నో పార్టీల నేతలను మందుపాతరలు పెట్టి చంపారు. అమాయక గిరిజనులను ఇన్‌ఫార్మర్ల నెపంతో అన్యాయంగా కాల్చి చంపి ఎన్నో కుటుంబాలకు మావోయిస్టులు తీరని శోకాన్ని మిగిల్చారు" అని ఆయన తెలిపారు. ఆయుధాలు వీడితే తప్ప మావోయిస్టులతో చర్చలు జరపబోమని ఆయన తేల్చిచెప్పారు.

కొన్ని రాజకీయ పక్షాలు, ముఖ్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మావోయిస్టులతో చర్చలు జరపాలని పోటీ పడుతున్నాయని బండి సంజయ్ ఆరోపించారు. రాష్ట్రంలో ఆరు గ్యారంటీల అమలులో వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకే కాంగ్రెస్ ఇలాంటి అంశాలను తెరపైకి తెస్తోందని విమర్శించారు. శాంతి భద్రతల సమస్యను రాజకీయం చేయడం సరికాదని హితవు పలికారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కేంద్రానికి లేఖ రాయనున్నారన్న వార్తల నేపథ్యంలో, బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా చర్చనీయాంశమయ్యాయి. మావోయిస్టుల విషయంలో కేంద్రం కఠినంగానే వ్యవహరిస్తుందని, చర్చలకు ఆస్కారం లేదని ఆయన వ్యాఖ్యల ద్వారా స్పష్టమవుతోంది. మనుషులను నిర్దాక్షిణ్యంగా చంపే మావోయిస్టులతో చర్చలు జరిపే ప్రసక్తే లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. ఆదివారం కరీంనగర్ జిల్లా లోని కొత్తపల్లిలో మీడియాతో మాట్లాడుతూ.. మావోయిస్టులతో మాటల్లేవు.. మాట్లాడుకోవడాలు లేవన్నారు. తుపాకీ చేతపట్టి అమాయకులను పొట్టనపెట్టుకు న్నోళ్లతో చర్చలు ఉండవన్నారు. మావోయిస్టులను నిషేధించిందే కాంగ్రెస్ పార్టీ అని, కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ సహా ఎంతో మంది నాయకులను మందుపాతరలు పెట్టి చంపినోళ్లు నక్సల్స్ అన్నారు. అమాయక గిరిజనులను ఇన్ ఫార్మర్ల నెపంతో అన్యాయంగా కాల్చి చంపి ఎన్నో కుటుంబాలకు మానసిక క్షోభ మిగిల్చినోళ్లు మావోయిస్టులన్నారు. తుపాకీ వీడనంత వరకు మావోయిస్టులతో చర్చల ఊసే ఉండదన్నారు.

**కేంద్ర కులగణన నిర్ణయం చారిత్రాత్మకం..**

దేశవ్యాప్తంగా కులగణన చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మకమన్నారు. దీనిపై కాంగ్రెస్ విజయమని చెప్పడం విడ్డూరం. కాంగ్రెస్ కులగణన సర్వేకు, మోదీ కులగణనకు పొంతనే ఉండదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ కులగణనతో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగింది.. బీసీల జనాభాను తగ్గించి చూపారన్నారు.

**కాంగ్రెస్ మాయమాటలను జనం నమ్మడం లేదు..**

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మాయమాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. 6 గ్యారంటీల అమలులో వైఫల్యాన్ని పక్కదోవ పట్టించేందుకే కాంగ్రెస్ డ్రామాలాడుతోందన్నారు. దొడ్డి దారిన అసత్యపు హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. రూ.4000 పింఛన్ వెంటనే అమలు చేయాలన్నారు. కల్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం అందించాలన్నారు. రైతు భరోసా రూ.15వేలకు పెంచాలి. హామీల అమలు కోసం బీజేపీ ప్రజల పక్షాన పోరాడుతుందన్నారు.

**పాస్ పోర్టు లేని విదేశీయులను పంపిస్తున్నాం...**

%పాస్ పోర్టు లేని రోహింగ్యాలను గుర్తించి వెనక్కి పంపిస్తున్నాం. రోహింగ్యాలపై కాంగ్రెస్ వైఖరి ఏమిటో చెప్పాలి. శాంతి భద్రతల సమస్యను రాజకీయం చేయడం సరికాదు. పాకిస్తానీలు వారి దేశం వెళ్లేందుకు సమయం ఇచ్చామన్నారు.

**కాళేశ్వరంపై నివేదిక ఇచ్చినా చర్యలెందుకు తీసుకోవడం లేదు..**

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో తప్పిదాలు జరిగాయని నివేదిక వచ్చినా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే. పరస్పరం సహకారం అందించుకోవడం వారికి అలవాటు. ప్రజల పక్షాన పోరాడేది ఒక్క బీజేపీ మాత్రమేనని బండి సంజయ్ అన్నారు.

## ఆర్టీసీ కార్మికులతో చర్చలకు రెడీ : మంత్రి పొన్నం

ఈ ప్రభుత్వం ప్రజాపాలన ప్రభుత్వం..ఏదైనా చర్చ ద్వారా సమస్యలు పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామని..మంత్రిని ఎప్పుడైనా కలవవచ్చని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని గుర్తు చేశారు.ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు 5,6 తేదీల్లో కార్మికులు ఎప్పుడు వచ్చినా సమస్యలపై చర్చిస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఆర్టీసీ సంస్థ కార్మికుల సంక్షేమం, ప్రయాణికుల సౌకర్యార్థం ప్రజాపాలన పనిచేస్తుందని మంత్రి పొన్నం వివరించారు. గత పదేళ్లుగా ఆర్టీసీ వ్యవస్థ నిర్వీర్యం అయిందని అన్నారు. నేడు ఆర్టీసీ పూర్తిగా లాభాల దిశలో ఉందన్నారు. పాత అప్పులు పాత సీసీఎస్ నిధులు లాంటివి వచ్చే ప్రయత్నం జరుగుతుందన్నారు. అనంతరం ఎల్కతుర్తి బస్ స్టేషన్ వద్ద అంబేద్కర్ జంక్షన్ సుందరీకరణ పనులను పరిశీలించారు. ఎల్కతుర్తి బస్టేషన్ లో ప్రారంభించిన ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్స్ ను పరిశీలించి కార్యకర్తలు, అధికారులతో కలిసి అల్పాహారం చేశారు.

# పార్టీ తప్పిదాలకు నాది బాధ్యత

కాదు, ఇకపై ఇటువంటివి జరగకుండా చూడటం తన కర్తవ్యం అన్నారు. ఇప్పుడు సిక్కు సామాజిక వర్గంతో కాంగ్రెస్ సయోధ్యకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు? అని సిక్కు సోదరుడు ఒక్కరు రాహుల్‌ను ఈ సందర్భంగా నిలదీశారు. పార్టీకి సంబంధించి 1984 ఘటనలు మాయని మచ్చలే అని అంగీకరిస్తున్నారా? అని కూడా ప్రశ్నించారు. దీనికి రాహుల్ అవునని వినయంగా బదులిచ్చారు. తలపాగాల విషయం, సిక్కుల ఇతర సమస్యల గురించి కూడా చర్చాగోష్టిలో ప్రస్తావన వచ్చింది. సిక్కులు కానీ ఇతర మతస్థులు కానీ తమ మతాచారాల పాటింపు విషయంలో ఎటువంటి భయాలు పెట్టుకోకుండా ఉండాలి.ఈ విధంగా చేయాల్సిన గురుతర బాధ్యత అధికార యంత్రాంగం , శాసించే పాలక పక్షంపై ఉంటుందని రాహుల్ స్పష్టం చేశారు. అయితే ఇది ప్రభుత్వానికి సంబంధించిన విషయం. తనకు సంబంధించి తమ పార్టీ ద్వారా అనూహ్య పరిస్థితుల్లో జరిగిన తప్పిదాలపై బాధ్యత తీసుకోవడం, ఇక ముందు ఇటువంటివి జరగకుండా చూడటం అని రాహుల్ బదులిచ్చారు. తాను పలుసార్లు సిక్కుల పవిత్ర మత స్థలి అమృత్‌సర్ స్వర్ణ దేవాలయానికి వెళ్లానని, అక్కడి పెద్దల ఆశీస్సులు తీసుకున్నానని వారితో ఇప్పుడు తనకు పార్టీకి సాదర సహోదర బంధం ఉందని వెల్లడించారు.

# పాకిస్థాన్‌కు భారత్ మరో షాక్.. 'బాగ్‌లిహార్' నుంచి నీటి సరఫరా నిలిపివేత

పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత దాయాది పాకిస్థాన్‌కు దెబ్బమీద దెబ్బ పడుతోంది. కఠిన ఆంక్షలతో పాక్‌ను కోలుకోని విధంగా భారత్ దెబ్బ కోడుతోంది. ఇప్పటికే సింధూ జలాల ఒప్పందాన్ని రద్దు చేసిన భారత్... తాజాగా బాగ్‌లిహార్ ఆనకట్ట నుంచి దాయాది దేశానికి నీటి సరఫరాను నిలిపివేసింది. పాక్‌ను ఎండగట్టే చర్యల్లో ఇది రెండోది. బాగ్‌లిహార్ డ్యామ్ నుంచి నీటి ప్రవాహాన్ని ఆపేందుకు ఆ డ్యామ్ స్లూయిస్ స్పిల్‌వేపై ఉన్న గేట్లను కిందకు దించేశారు. దాంతో పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌కు ఇక్కడ నుంచి నీటి సరఫరా నిలిచిపోయింది. అయితే, ఇది స్వల్పకాల చర్యగా అధికారులు పేర్కొన్నారు. తద్వారా అవసరమైతే భారత్ కఠిన చర్యలు తీసుకోగలదని పాక్‌కు తెలియజేసినట్లైందన్నారు.

900 మెగావాట్ల జలవిద్యుత్తు ఉత్పత్తి కోసం ఈ డ్యామ్‌ను చినాబ్ నదిపై 2008లో నిర్మించారు. ఈ డ్యామ్ పొడవు దాదాపు 145 మీటర్లు. సింధు జలాల ఒప్పందం కింద పాకిస్థాన్‌కు అత్యధిక వాటా నీళు లభించిన నదుల్లో చినాబ్ కూడా ఒకటి. పంజాబ్ ప్రావిన్స్‌లో ఎక్కువగా పంటపొలాలు దీనిపై ఆధారపడి ఉన్నాయి. కాగా, ఉగ్రదాడి జరిగిన తర్వాత ఏప్రిల్ 26న సింధు జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేసిన విషయం తెలిసిందే. ఇలా పహల్గామ్ పాశవిక దాడి తర్వాత దాయాది దేశాన్ని భారత్ అన్ని వైపుల నుంచి దిగ్బంధనం చేస్తోంది.

# మీరు కోరుకున్నది జరుగుతుంది

**ఢిల్లీ :** పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం మెజారిటీ ప్రజలు పాకిస్థాన్ పై ప్రతీకారం కోరుకుంటున్న తరుణంలో రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశ ప్రజలు ఏది ఆకాంక్షిస్తున్నారో అది ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కచ్చితంగా జరుగుతుందని రాజ్‌నాథ్ సింగ్ భరోసా ఇచ్చారు. భారత్ వైపు వక్ర దృష్టి సారించే వారికి సైన్యంతో కలిసి గట్టిగా బుద్ధి చెప్పడం తన బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఇటీవల పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌తో ఉద్రిక్తతలు పెరిగిన తరుణంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ రాజ్‌నాథ్ సింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. "రక్షణ మంత్రిగా, మన సైనికులతో కలిసి పనిచేస్తూ దేశ సరిహద్దులను కాపాడటం నా బాధ్యత. అలాగే, మన దేశం వైపు దుష్ట ఆలోచనలతో చూసే వారికి సాయుధ బలగాలతో కలిసి తగిన జవాబివ్వడం కూడా నా బాధ్యతే" అని ఆయన పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ పనితీరు, ఆయన దృఢ సంకల్పం, నిర్ణయాలు తీసుకునే విధానం ప్రజలందరికీ సుపరిచితమేనని, ప్రజల మనోభావాలకు అనుగుణంగానే చర్యలు ఉంటాయని ఆయన పరోక్షంగా సూచించారు.

పహల్గామ్ దాడికి పాల్పడిన ఉగ్రవాదులకు సరిహద్దు ఆవలి నుంచి సంబంధాలున్నాయని భారత్ ఇప్పటికే ఆరోపించింది. ఈ నేపథ్యంలో పాకిస్థానీయులకు వీసాలు నిలిపివేయడం, సింధు జలాల ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపివేయడం వంటి చర్యలను భారత్ చేపట్టింది. గత కొద్ది రోజులుగా నియంత్రణ రేఖ వెంబడి పాకిస్థాన్ దళాలు అనేకసార్లు కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించగా, భారత సైన్యం సమర్థవంతంగా తిప్పికొట్టింది. ప్రస్తుత పరిస్థితుల్లో రక్షణ మంత్రి చేసిన వ్యాఖ్యలు, భవిష్యత్తులో భారత్ వైఖరి ఎలా ఉండబోతుందనే దానికి సంకేతంగా నిలుస్తున్నాయి.

# మేజర్ ప్రాజెక్టులలో పూడిక తీత పనులకు శ్రీకారం : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

మట్టి,ఇసుక పేరుకు పోవడంతో నీటి సామర్థ్యం తగ్గి పోయిందన్నారు.ఆరు దశాబ్దాలుగా పూడిక తీత పనులు చేపట్టక పోవడంతో నీటి లభ్యత తగ్గి పోయి టెల్ ఎండ్ భూములకు సరిపడా నీరు అందడం లేదన్నారుఖమ్మం జిల్లాలో నిర్మిస్తున్న సీతారాం సాగర్ ప్రాజెక్టుకు 67 టి.యం.సి ల గోదావరి జలాల నీటి కేటాయింపును కాంగ్రెస్ ప్రభుత్వం సాదించిందన్నారు.కునేరు నుండి పాలేరు రిజర్వాయర్ కు వరద కాలువ ద్వారా పది టి.యం.సి ల నీటిని తరలించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.తద్వరా పాలేరు వద్ద ఎత్తిపోతల పథకం నిర్మించి కోదాడ నియోజకవర్గ పరిధిలోని మోతె మండలానికి నీరు అందించ నున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.

**కళ్యాణాలక్ష్మి/షాధి ముబారక్ చెక్కుల పంపిణీ**

కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో జరుగుతున్న అభివృద్ధిలో ప్రతీ ఒక్కరు విధిగా భాగస్వామ్యం కావాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.హుజుర్నగర్, కోదాడ నియోజకవర్గాలకు చెందిన ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.తన జీవితాన్ని ప్రజా జీవితానికి అంకితం చేసి నిబద్ధత, నిజాయితీతో పారదర్శకంగా ఈ ప్రాంత అభివృద్ధికి పాటు పదుతున్నానని ఆయన అన్నారు.హుజుర్నగర్ నియోజకవర్గ పరిధిలోని 231 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ/షాధి ముబారక్ పథకంలో భాగంగా రెండు కోట్ల ముప్పయి లక్షల రూపాయల చెక్ లను ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూమహిళల జీవితాలలో వెలుగులు నింపడం ప్రభుత్వ సంకల్పమని ఆయన పేర్కొన్నారు.మహిళలను సుసంపన్నం చేసేందుకే వడ్డీలేని రుణాలు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ ప్రాంత విద్యార్థి యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు వీలుగా ఇక్కడ ఐ.టి.ఐ తో పాటు అద్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ ను నెలకొల్పినట్లు ఆయన వివరించారు.

# కాంగ్రెస్ పాలనలో రైతు బీమా నిర్వీర్యం..!

యాసంగి పైసలు ఎప్పుడు ఇస్తారు అని మేము అసెంబ్లీలో అడిగిన ప్రశ్నకు.. మార్చి 31 లోగా మొత్తం చెల్లిస్తామని చెప్పి మాట తప్పారు. మొత్తంగా రైతు బంధు పథకాన్ని ప్రశ్నార్థకం చేసారు.రుణమాఫీ హామీ విషయంలో మేము వెంటబడితే దేవుళ్ల మీద ఒట్లు వేసి మాట తప్పారు. సగం మందికి కూడా రుణమాఫీ చేయకుండా రైతుల ఉసురుపోసుకున్నారు. ఇప్పుడు రైతు కుటుంబాలకు ధీమా ఇచ్చే రైతు బీమా పథకాన్ని లేకుండా చేస్తున్నారు.ఇంతకంటే అమానుషం ఏమైనా ఉంటదా? ఇది కచ్చితంగా రైతు వ్యతిరేక ప్రభుత్వమే. పాలన గాలికి వదిలేసి గాలి మోటార్లలో చక్కర్లు కొట్టే ముఖ్యమంత్రి, మంత్రులకు రైతు కుటుంబాల కన్నీళ్లు కనిపించడం లేదా? వివిధ కారణాలతో గడిచిన మూడు నెలల్లో సుమారు వందకు పైగా రైతులు చనిపోయినట్లు తెలుస్తోంది.ప్రభుత్వం ప్రీమియం చెల్లించకపోవడంతో ఆయా కుటుంబాలకు రైతు బీమా సాయం అందకుండా పోయింది. ఒకవైపు కుటుంబ పెద్దను కోల్పోయి, మరోవైపు రైతు బీమా అందక ఆ కుటుంబాలు తీవ్ర మానసిక వేదనను అనుభవిస్తున్నాయి.రైతు కుటుంబాలకు ప్రభుత్వమే రూ.5లక్షలు చెల్లించి, ఎల్ఐసీ కి పెండింగ్ లో ఉన్న ప్రీమియం తక్షణం కట్టాలని" రాష్ట్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు హరీష్ రావు.

రాష్ట్ర ప్రభుత్వ వైఖరి విద్యార్థుల పాలిట శాపంగా మారిందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ కళాశాలలకు దాదాపు రూ.800 కోట్ల మేర రీయింబర్స్‌మెట్ బకాయిలు ఉందన్నారు. డిగ్రీ పరీక్షలు నిర్వహించాలని విద్యార్థలు ప్రభుత్వాన్ని వేడుకొనే దుస్థితి రావడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అగ్రహం వ్యక్తం చేశారు.

సకాలంలో పరీక్షలు నిర్వహించకపోతే.. పోటీ పరీక్షలు రాయడానికి మూడో సంవత్సరం విద్యార్థులు అర్హత కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో సిఎం, ఇతర మంత్రులు తమకేమీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి మాత,గోమాత పూజలు



**శేర్లింగంపల్లి. ఈరోజు తెలంగాణ. మే 4** ఆర్యవైశ్య సంఘం మహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరీ మాశెట్టి ప్రభాకర్ గుప్తా ఆధ్వర్యంలో వాసవి మాత పూజ, గోమాత పూజలు ఘనంగా జరిగాయి, ఈ పూజలో బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్సంగారెడ్డి జిల్లా పటాన్చెరువు ఆర్ సి పురం అమీన్పూర్ బీరంగూడ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి యొక్క గోశాల వద్ద రామకృష్ణ నగర్ ఆర్యవైశ్య సంఘం ప్రభాకర్ గుప్త రామకృష్ణ నగర్ కాలనీ అధ్యక్షులు నాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలో గోపూజ గరుకు స్థంభం ప్రతిష్ట ఆధ్యాత్మిక కార్యక్రమం గోవులకు మేత సరఫరా చేశారు, తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బృందం. ఆదివారం బీరంగూడ శివాలయం గోశాల వద్ద ఆర్యవైశ్య సంఘం రామకృష్ణ నగర్ అధ్యక్షులు దూదిపర్తి నాగమల్లేశ్వరరావువైశ్య సంఘం జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ ప్రభాకర్ గుప్తా ఆధ్వర్యంలో గోవు పూజ కార్యక్రమం గొప్పగా జరిపించడం జరిగింది. గో పూజ గరుకు స్తంభం ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్, యూత్ అధ్యక్షులు కుమార్ యాదవ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ ఆర్గనైజ్ సెక్రెటరీ శ్రీనివాస్ యాదవ్ పాల్గొని ఘనంగా గోమాత పూజ చేసి గురుక స్తంభం ప్రతిష్ట ఆధ్యాత్మిక కార్యక్రమం గోపూజ చేయడం జరిగింది. ప్రభాకర్, బేరీ రామచంద్ర యాదవ్ ను ఘనంగా సన్మానించడం జరిగింది. ప్రభాకర్ గుప్తా గోశాలకు డీసీఎం నిండుగారూ.15000 పశుగ్రాసం పచ్చి గడ్డి గోవులకు మేతగా ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్కె నగర్ కాలనీ అధ్యక్షులు నాగమల్లేశ్వరరావు, ప్రభాకర్ గుప్తా పూజలలో పాల్గొన్న వారికి శుభాకాంక్షలు తెలిపారు

# అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత

## జోరుగా సాగుతున్న అక్రమ ఇసుక రవాణా.....



**గన్నేరువరం, ఈరోజు తెలంగాణ. మే 4** పోలీసులు అక్రమ ఇసుక రవాణాను అడ్డుకుంటున్నప్పటికీ ఇసుక మాఫియా ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. తిమ్మాపూర్ మండలం రేణిగుంట, నేదునూరు నుండి అక్రమ ఇసుక గన్నేరువరం మండలం గుండ్లపల్లి స్టేజ్, గుండ్లపల్లి గ్రామాలకు చేరుతుంది. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేసి అధిక ధరలకు అమ్ముకొని ఇసుక మాఫియా సొమ్ము చేసుకుంటూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు.. ఎలాంటి అనుమతులు లేకుండా రేణిగుంట నుండి గుండ్లపల్లికి అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ట్రైని ఎస్ఐ జే అరుణ్ తెలిపారు. అడపాదడపా చర్యల వల్లే ఇసుక మాఫియా రెచ్చిపోతున్నారని రాత్రి వేళల్లో సిద్దిపేట, హైదరాబాద్ ప్రాంతాలకు ఇసుకను తరలించి సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు తక్షణం ఇసుక అక్రమ రవాణా పై దృష్టి సారించి కట్టడి చేయాలని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# ధనవంతులు అవ్వాలనుకుంటున్నారా? అయితే వారెన్ బఫెట్ ఐదు సూత్రాలను ఫాలో అయిపోయిండి

వారెన్ బఫెట్ పాటించే ఐదు విజయవంతమైన పెట్టుబడి సూత్రాలను మీరు కూడా పాటించి ధనవంతులు అవ్వొచ్చు. నిరంతర అభ్యాసం, దీర్ఘకాలిక పెట్టుబడులు, ప్రమాదాలను అర్థం చేసుకోవడం, సరళత, క్రమశిక్షణ - ఇవి ధనవంతులు కావడానికి కీలకమైన అంశాలు. వాటి గురించి మరింత వివరంగా ఇప్పుడు తెలుసుకుందాం..వారెన్ బఫెట్ ప్రపంచంలోనే పెద్ద పెట్టుబడిదారుడు. ధనవంతులు అవ్వడానికి ఆయన చెప్పిన ఓ ఐదు సూత్రలు మీ జీవితంతో ఆర్థిక క్రమశిక్షణ తెచ్చి, మిమ్మల్ని దీర్ఘకాలంలో ధనవంతులను చేయొచ్చు. మరి ఆ ఐదు సూత్రాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..

1. నేర్చుకోవడం ఎప్పుడూ ఆపకండి

జ్ఞానం గొప్ప పెట్టుబడి అని బఫెట్ నమ్ముతారు. ప్రతిరోజూ పుస్తకాలు చదువడం, కొత్త జ్ఞానాన్ని సంపాదించాలి. ఆర్థిక మార్కెట్లు అయినా లేదా కొత్త సాంకేతికత అయినా, నిరంతర అభ్యాసం మీకు మంచి నిర్ణయాలు తీసుకోవడంలో సహాయపడుతుంది. మీరు ఎంత ఎక్కువ నేర్చుకుంటే అంత ఎక్కువ సంపాదిస్తారు. కాబట్టి, పుస్తకాలు, సెమినార్లు లేదా ఆన్లైన్ కోర్సుల ద్వారా మిమ్మల్ని మీరు అప్డేట్ చేసుకోండి.

2. దీర్ఘకాలిక పెట్టుబడి పెట్టండి

బఫెట్ పెట్టుబడి తత్వశాస్త్రం చాలా సులభం. మంచి కంపెనీలో పెట్టుబడి పెట్టండి. దానిని ఎక్కువ కాలం కొనసాగించండి. అవి స్టాక్ మార్కెట్ స్వల్పకాలిక హెచ్చుతగ్గులచే ప్రభావితం కారు. బలమైన వ్యాపార నమూనా ఉన్న భవిష్యత్తులో వృద్ధికి అవకాశం ఉన్న కంపెనీలలో పెట్టుబడి పెట్టాలని అతని సలహా. దీర్ఘకాలిక సంపద సృష్టికి ఓర్పు కీలకం.

3. ప్రమాదాలను అర్థం చేసుకోండి

బఫెట్ రిస్క్ కి భయపడడు, కానీ దానిని అర్థం చేసుకోవడంలో, నియంత్రించడంలో అతను నిపుణుడు. బఫెట్ ప్రకారం.. ఏదైనా పెట్టుబడి పెట్టే ముందు, కంపెనీ ఆర్థిక స్థితి, మార్కెట్ పరిస్థితులు, సంభావ్య నష్టాలను విశ్లేషించండి. జాగ్రత్తగా పెట్టుబడి పెట్టడం వల్ల రిస్క్ తగ్గుతుంది.

4. సరళతను నమ్మండి

బఫెట్ సంక్లిష్టమైన పెట్టుబడి వ్యూహాల కంటే సరళతను ఇష్టపడతాడు. వారు వ్యాపారాన్ని సులభంగా అర్థం చేసుకునే కంపెనీలలో పెట్టుబడి పెడతారు. మీరు బాగా అర్థం చేసుకున్న రంగాలలో మాత్రమే పెట్టుబడి పెట్టాలని అతని సలహా. ఇది తప్పులను తగ్గించడమే కాకుండా ఆత్మవిశ్వాసాన్ని కూడా పెంచుతుంది.

5. క్రమశిక్షణ, సహనాన్ని కాపాడుకోండి

బఫెట్ విజయానికి ప్రధాన కారణం ఆయన క్రమశిక్షణా విధానం. వారు భావోద్వేగాల ఆధారంగా నిర్ణయాలు తీసుకోరు.

# స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ. పేదవాడు సొంత ఇంటి కోసం ఉద్యమాలు చేసే దుస్థితి

## సిపిఐ శేర్లింగంపల్లి నియోజకవర్గ కార్యదర్శి టి రామకృష్ణ



**శేరిలింగంపల్లి. ఈరోజు తెలంగాణ. మార్చి 4** సిపిఐ శేర్లింగంపల్లి నియోజకవర్గం శ్రీ రామ్ నగర్ శాఖ 5వ మహాసభ. ఎస్ కొండలయ్య అధ్యక్షతన . ఈరోజు ఉదయం 11 గంటలకు. సిపిఐ మండల కార్యాలయం ఇజ్జత్ నగర్ లో. జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సిపిఐ శేర్లింగంపల్లి నియోజకవర్గ కార్యదర్శి టి రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ పేదలకు ఇప్పటికీ ఇల్లు లేక ఉద్యమాలకు సిద్ధమవుతున్నారు. ఏ ప్రభుత్వాలు పరిపాలన చేసిన. ఏమి మారెను పేదవాని బ్రతుకులు. శ్రీ రామ్ నగర్ లో మౌలిక వసతులు కల్పించాలని. శ్రీరామ్నగర్ కాలనీలో కిరాయికి ఉన్నటువంటి. వలస కార్మికులకు సొంటింటి కలను నెరవేర్చాలని. లేనిపక్షంలో. గత ప్రభుత్వాలకు పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు.... ఈ కార్యక్రమంలో. సిపిఐ జిల్లా సమితి సభ్యులు కే చందు యాదవ్ డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి కే వెంకట స్వామి. ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు కె సుధాకర్. బి నారాయణ. రఘు.. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ్ నగర్ సిపిఐ నూతన కమిటీని. సిపిఐ రామకృష్ణ ప్రకటించినారు.. ఎస్ కొండలయ్య కార్యదర్శి

# సమస్యల పరిష్కారానికి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు పాదయాత్ర



**శేర్లింగంపల్లి. ఈరోజు తెలంగాణ. మే 4** శేరిలింగంపల్లి డివిజన్ లోగల రాజీవ్ గృహకల్పలో నూతనంగా చేపట్టే సీసీ రోడ్డు పనులను మరియు స్థానికప్రజలు ఎదుర్కోంటున్న పలు సమస్యలను పరిష్కరించే దిశగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు నేరుగా మార్నింగ్ వాక్ లో భాగంగా పాదయాత్ర చేపట్టారు. రాజీవ్ గృహకల్ప పరిసర ప్రాంతల్లో విస్తృతంగా పర్యటించి, స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా నెలకొన్న పలు సమస్యలు కార్పొరేటర్ గారి దృష్టికి తీసుకురావడంతో వాటిని సకాలంలో పరిష్కరించేలా తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం గోపిచెరువులో ప్రధాన నాలా పనులు మధ్యలో నిలిపివేసిన కారణంగా కార్పొరేటర్ గారు సందర్శించి హైడ్రా సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి నాలా పనులను త్వరితగతిన పూర్తిచేయమని, గోపిచెరువులో ఉన్న మురికి నీటిని తొలిగించమని ఆదేశించారు. తద్వారా డ్రైనేజీ నీరు చెరువులో నిల్వకుండ ఉంటుందని, డ్రైనేజీ నీటి వల్ల చెరువులో గుర్రపుడెక్క పేరుకుపోయిందని, దోమల బారి నుండి ఉపశమనవుతుందని, శాశ్వతంగా సమస్య పరిష్కారమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ ఎఈ భాస్కర్, పాపిరెడ్డి నగర్ ప్రెసిడెంట్ బద్దం కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, సందయ్య నగర్ కాలనీ ప్రెసిడెంట్ బస్వరాజ్, సురభి కాలనీ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, బసవయ్య, కుటుంబరావు, యోగేశ్వర్రావు, షఫీ, నర్సింలు, సారయ్య గౌడ్, మహేందర్, కుమార్, కొండల్ రెడ్డి, రవీందర్, మల్లికార్జున, శివ, గోపాల్, నారాయణ, కమలాకర్, బాబ్జి, శాంతరావు, రాములు, మహిళలు సుజాత, కుమారి, సుధారాణి, లక్ష్మి, జయ, జయలక్ష్మి, సునీత, ఛాయదేవి, సౌజన్య, సత్యవతి, గౌసియా స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# భారీగా తగ్గుతున్న బంగారం రేట్లు..



ప్రపంచవ్యాప్తంగా ఉన్న పెట్టుబడిదారులకు ప్రస్తుతం బంగారం అనేది రిస్క్ లేని పెట్టుబడి ఎంపికగా మారింది. పెరుగుతున్న అనిశ్చితితో పాటు ద్రవ్యోల్బణం భయాల నేపథ్యంలో బంగారంపై పెట్టుబడి పెట్టే వారి సంఖ్య బాగా పెరిగింది. ఒకానొక సమయంలో 10 గ్రాముల బంగారం ధర రూ.లక్షకు చేరువైనా క్రమేపి తగ్గుతూ వస్తుంది. నిపుణులు బంగారం ధరలు భవిష్యత్లో కూడా తగ్గుతాయని వివరిస్తున్నారు.%ఇటీవల కాలంలో ప్రపంచ మార్కెట్లో బంగారం ధరలు భారీగా తగ్గుతున్నాయి. ప్రపంచ మార్కెట్లో గత 10 రోజుల్లో బంగారం ఔన్సుకు 300 డాలర్ల వరకు తగ్గింది. అంటే ఔన్సుకు 3500 డాలర్ల నుంచి నుండి 3200 డాలర్లకు పడిపోయింది. బంగారం ధర తగ్గడానికి అమెరికా, చైనా ప్రధాన కారణాలుగా ఉన్నాయి. కార్మిక దినోత్సవం కారణంగా చైనాలో మే 5 వరకు సెలవులు ఉన్నాయి. దీని కారణంగా డిమాండ్ పడిపోయింది. దీంతో పాటు, అమెరికాలో సంతృప్తికరమైన ఉపాధి గణాంకాలు, అమెరికా-చైనా సుంకాల యుద్ధంలో సడలింపు సంకేతాలు, త్వరలో కొత్త ఒప్పందం కుదుర్చుకుంటుందనే ఆశల నేపథ్యంలో బంగారం ధరలను తగ్గాయని నిపుణులు చెబుతున్నారు. అయితే భవిష్యత్తులో ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి సంకేతాలు కనిపిస్తున్నాయని, అందువల్ల పెద్ద క్షీణతకు అవకాశం లేదని మరికొంత మంది చెబుతున్నారు. బంగారం ధరలు తగ్గడానికి అనేక ప్రధాన కారణాలు ఉన్నాయి. ప్రపంచ వాణిజ్య చర్చలపై మార్కెట్ సెంటిమెంట్ మెరుగుపడటంతో ఈ వారం బంగారం ధరలు తగ్గాయి. భారతదేశం, జపాన్, దక్షిణ కొరియా, చైనాలతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునే అవకాశాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ లేవనెత్తారు. చైనాకు సంబంధించిన సోషల్ మీడియా పోస్టులు అమెరికా సుంకాలపై చర్చలను తిరిగి ప్రారంభించిందని పేర్కొన్నాయి. ఇది కాకుండా చైనాలో సెలవుల వల్ల కూడా బంగారం ధరలు తగ్గాయని నిపుణులు చెబుతున్నారు. చైనాలో కార్మిక దినోత్సవ సెలవుల కారణంగా మే 1 నుంచి 5 వరకు మార్కెట్ మూసిశారు. ప్రపంచంలోనే అత్యధికంగా బంగారం వినియోగించే దేశం చైనా కాబట్టి ఈ కాలంలో డిమాండ్ తగ్గింది. అమెరికాలో ఉపాధి నివేదిక కూడా బంగారం ధరలపై ప్రభావం చూపింది. ఏప్రిల్లో అమెరికాలో 1.77 లక్షల కొత్త ఉద్యోగాలు సృష్టించారని ఆ నివేదికలో పేర్కొన్నారు. ఈ వారం బంగారం క్షీణత వార్తల్లో నిలిచినప్పటికీ బంగారానికి దీర్ఘకాలిక మద్దతు బాగా ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. దానిని బలపరిచే అనేక అంశాలు ఉన్నాయి. భౌగోళిక రాజకీయ అనిశ్చితులు నేపథ్యంలో బంగారం ధరలు ఇంక తగ్గవని కొంత మంది నిపుణులు చెబుతున్నారు.


# గడియారాల విషయంలో భారత రైల్వేల ఆసక్తికర పోటీ..




భారతదేశంలో చవకైన ప్రజా రవాణా సాధనంగా రైల్వే ప్రయాణాన్ని ప్రజలు ఎంచుకుంటూ ఉంటారు. ముఖ్యంగా దూరప్రాంత ప్రయాణాలకు ప్రజలు రైలునే ఆశ్రయిస్తూ ఉంటారు. ఈ నేపథ్యంలో ప్రజలకు సేవలను అందించేందుకు దేశంలో చాలా రైల్వే స్టేషన్లు ఉన్నాయి. అయితే ఈ రైల్వే స్టేషన్కు వెళ్లిన వెంటనే డిజిటల్ గడియారాలు ప్రజలు కనిపిస్తూ ఉంటాయి. ఏళ్లుగా ఈ డిజిటల్ గడియారాలు సేవలు అందిస్తున్నాయి. తాజాగా వీటిని అప్డేట్ చేసేందుకు రైల్వే శాఖ నిర్ణయం తీసుకుంది.%దేశవ్యాప్తంగా ఉన్న రైల్వే స్టేషన్లలో కొత్త డిజిటల్ గడియారాలను ఏర్పాటు చేయడానికి డిజైన్లను ఆహ్వానిస్తూ భారత రైల్వేలు దేశవ్యాప్తంగా ఒక ఆసక్తికర పోటీని ప్రారంభించింది. రైల్వే స్టేషన్స్లోని ప్లాట్ఫారమ్లు, స్టేషన్ ప్రాంగణాల్లో ఉపయోగించే డిజిటల్ గడియారాలకు ఏకరూపతను తీసుకురావడమే లక్ష్యం భారత రైల్వే శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. భారతదేశం నివసించే వారు మాత్రమే ఈ పోటీకు అర్హులు. ఈ పోటీను మూడు విభాగాలుగా విభజించారు. నిపుణులు, కళాశాల విద్యార్థులు, విశ్వవిద్యాలయ విద్యార్థులు, పాఠశాల విద్యార్థులు. మొత్తం మీద ఉత్తమ డిజైన్కు రూ.5 లక్షల నగదు బహుమతిని అందిస్తామని ప్రకటించింది. ప్రతి విభాగంలో పాల్గొనేవారికి ఐదుగురికి ఒక్కొక్కరికి రూ.50,000 విలువైన కన్సోలేషన్ బహుమతులు అందిస్తామని ప్రకటించింది. రైల్వే మౌలిక సదుపాయాల రూపకల్పనలో స్థిరత్వాన్ని మెరుగుపరచడమే కాకుండా ప్రజా వినియోగ సేవలకు సృజనాత్మకంగా తోడ్పడటంలో యువతను భాగస్వామ్యం చేయాలనే లక్ష్యంతో ఈ పోటీను నిర్వహిస్తున్నట్లు రైల్వే శాఖ ప్రకటించింది. ఆసక్తి ఉన్న వ్యక్తులు మే 31 లోపు %ఎశీత్వర్.జూతీఏతీఎ.తీఖఅశ్రీఅవ్.స్త్రశీజ.ఱఅ% కు తమ డిజైన్లను సమర్పించవచ్చు.ఈ పోటీపై రైల్వే బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఇన్ఫర్మేషన్ %డ% పబ్లిసిటీ) దిలీప్ కుమార్ మాట్లాడుతూ సమర్పించిన అన్ని డిజైన్లు అసలైనవిగా, ఎటువంటి కాపీరైట్ ఉల్లంఘనలకు గురికాకుండా ఉండాలని పేర్కొన్నారు. పోటీలో పాల్గొనే పాఠశాల విద్యార్థులకు చెల్లుబాటు అయ్యే పాఠశాల గుర్తింపు అవసరమని స్పష్టం చేశారు. కళాశాల విద్యార్థులు కూడా తమ ఐడీ కార్డును సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ప్రొఫెషనల్స్ మాత్రం భారత ప్రభుత్వం జారీ చేసిన గుర్తింపు కార్డులను అందించాల్సి ఉంటుందని వివరించారు.

# వర్షాకాలం రాకముందే ఈ ఆఫ్‌బీట్ ప్రదేశాలను చుట్టేసిరండి..!





వర్షాకాలంలో ప్రయాణాలు చేయడం ఇష్టంలేని వారు అంతకుముందే ఈ అరుదైన ఆఫ్‌బీట్ డెస్టినేషన్లకు వెళ్లడానికి ట్రై చేయండి. ఇవి పశ్చిమ కనుమల్లో ఉండే అద్భుతమైన పర్యాటక ప్రాంతాలు.

అమెజాన్‌లో తక్కువ ధరకే స్మార్ట్ స్క్రీన్, గొప్ప పెర్ఫార్మన్స్ చూపే టాప్ క్వాలిటీ టాబ్లెట్స్‌ను సొంతం చేసుకోండి

కొంత మంది పర్యాటకులు కొద్దిపాటి వర్షపాతం కనిపించినా తమ ప్రయాణ ఏర్పాట్లను పూర్తిగా రద్దు చేసుకుంటారు. అది వినడానికి ఆశ్చర్యంగా అనిపించినా నిజమనే చెప్పాలి. వర్షాకాల ప్రయాణం చాలా అద్భుతంగా ఉంటుందని తెలిసినా కొందరు బయటకు వెళ్లలేరు. అయితే, అలాంటి ప్రయాణికులు వర్షాకాలం ప్రారంభమవ్వడానికి ముందే పశ్చిమ కనుమల్లోని ఈ ఆఫ్‌బీట్ ప్రదేశాలను సందర్శించి రండి. ఎందుకంటే వర్షాకాలంలో ఆ ప్రదేశాలు ఎక్కువకాలం అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉండటంతో అంతకన్నా ముందే ఓ ట్రిప్ ప్లాన్ చేయడం మంచిది. మరోవైపు ప్రస్తుత సమయంలో ప్రకృతి కూడా కొత్త అందాలతో నిండి ఉంటుంది కాబట్టి ప్రయాణ ఏర్పాట్లు చేసుకోవచ్చు.

**అగుంబే, కర్ణాటక..**

కర్ణాటకలోని శివమొగ్గ జిల్లాలో ఉండే అగుంబే అనే పర్యాటక ప్రదేశాన్ని దక్షిణ భారతదేశంలోని చిరపుంజీ అని పిలుస్తారు. ప్రస్తుతానికి రుతుపవనాలు చాలా దూరంగా ఉండటంతో వర్షం గురించి ఆలోచించే ప్రయాణికులు భయపడాల్సిన అవసరం లేదు. ఎంచక్కా ఫ్యామిలీతో విహరించి అక్కడి అరణ్య ప్రాంతాన్ని, చుట్టుపక్కల గ్రామాలను సందర్శించవచ్చు. ఈ ప్రదేశం గొప్ప ప్రకృతి అందాలు, సాంస్కృతిక అనుభవాలను కలిగి ఉంది. దీంతో వేసవిలో అక్కడ విహరించడానికి అద్భుతంగా ఉంటుంది.

**వట్టకనల్, తమిళనాడు..**

తమిళనాడులోని అద్భుతమైన పర్యాటక ప్రదేశాల్లో కొడైకెనాల్ ఒకటి. దానికి సమీపంలోనే ఉంటుంది ఈ వట్టకనల్ అనే మరో అందమైన ప్రదేశం. అక్కడి పరిసరాలన్నీ చాలా ఆహ్లాదకరంగా, అద్భుతంగా, అందంగా ఉండటంతో ప్రకృతి ప్రేమికులకు స్వర్గధామంలా అనిపిస్తుంది. చుట్టూ కొండలు, లోయలు, పచ్చిక బయళ్లు పర్యాటకుల మనసును హత్తుకునేలా ఉంటాయి. అక్కడ అద్భుతమైన హోమ్‌స్టేల సౌకర్యం కూడా అందుబాటులో ఉండటంతో ఎలాంటి బెరుకు లేకుండా హాలిడేని ప్లాన్ చేయొచ్చు.

**పొన్ముడి, కేరళ..**

కేరళలోని తిరువనంతపురం సమీపంలో ఉండే అందమైన హిల్‌స్టేషన్ పొన్ముడి. అక్కడ పొగమంచుతో కనిపించే అందమైన కొండలు, ఆశ్చర్యం కలిగించే ప్రకృతి దృశ్యాలు పర్యాటకులకు కనువిందు చేస్తాయి. అలాగే అన్యదేశ సీతాకోకచిలుకలతో సహా పెద్ద మొత్తంలో అరుదైన వృక్ష, జంతుజాలం కూడా అలరిస్తాయి. ఏడాది పొడవునా అక్కడి ఉష్ణోగ్రతలు కూడా సాధారణంగా ఉండటంతో వేసవి టూరిస్ట్ స్పాట్‌గానూ పనికొస్తుంది. అలాగే కల్లార్ నది అందాలు, మీన్‌ముట్టి జలపాతం సవ్వడులు గొప్ప ఆహ్లాదాన్ని పంచుతాయి.

**పొల్లాచ్చి, తమిళనాడు..**

తమిళనాడులోని కోయంబత్తూర్‌కు సుమారు 50 కిలోమీటర్ల దూరంలో ఉండే పొల్లాచ్చి సైతం మంచి ఆఫ్‌బీట్ డెస్టినేషన్. ఇది అన్నామలై పర్వత కొండల్లో ఉండే సుందరమైన ప్రదేశం. ముఖ్యంగా అక్కడ తేయాకు తోటలతో పాటు చెరుకు, ఇతర పంటలకు ప్రసిద్ధి చెందింది. సహజంగానే ఇది వ్యవసాయ ఆధారిత ప్రదేశం కావడంతో చూడచక్కని ప్రదేశాలు ఆకట్టుకుంటాయి. కొడైకెనాల్‌ను సందర్శించే వారు తప్పక ఈ పొల్లాచ్చిని కూడా సందర్శిస్తారు. దీంతో మీరూ ఈ రెండు ప్రదేశాలను ఒకే టూర్‌లో కవర్ చేసే వీలుంటుంది.

**చోర్లా ఘాట్స్, గోవా..**

కర్ణాటక, మహారాష్ట్ర, గోవా మూడు రాష్ట్రాలు కలగలిసే అరుదైన ప్రదేశం ఈ చోర్లా ఘాట్స్. ఇది గోవా రాజధాని పనాజీకి సుమారు 50 కిలోమీటర్ల దూరంలో ఉండటంతో ప్రకృతి ఒడిలో అద్భుతమైన దృశ్యాలను కలిగి ఉంటుంది. సాధారణంగా గోవాకు వెళ్లేవారంతా బీచ్‌లు, అక్కడి చారిత్రక కట్టడాలనే చూసొస్తారు. ఈ చోర్లాఘాట్స్‌ను పెద్దగా పట్టించుకోరు. సహ్యాద్రి పర్వత శ్రేణుల్లో ఉండే ఈ అందమైన ప్రదేశానికి కార్ లేదా బైక్‌పై వెళ్లాలి. విశాలమైన పొలాలు, అందమైన సరస్సులు, పురాతన వంతెనల గుండా సాగే ఆ ప్రయాణం గోవా ట్రిప్‌ను మరో లెవెల్‌కు తీసుకెళుతుంది.

## పర్యాటకులను ఆకర్షిస్తున్న

# చందంపేట గుహలు..



గుహలు అనగానే మనకు బొర్రా గుహలు , బెలుం గుహలు గుర్తొస్తాయి. తెలంగాణలో అద్భుతమైన కళాసంపద మాత్రమే కాదు అత్యద్భుతమైన శిలా సంపద కూడా ఉన్నది.

పర్యాటకులను ఆకర్షిస్తున్న చందంపేట గుహలు.. మన తెలంగాణలోనే!

గుహలంటే బెలుం గుహలేనా? గుహలంటే బొర్రా గుహలేనా? వీటిని మించి మైమరిపించి ఆహ్లాదాన్ని పంచే గుహలు మన దగ్గర కూడా ఉన్నాయి. కానీ అవి సరైన గుర్తింపునకు నోచుకోలేదు. పర్యాటక ప్రదేశాలుగా పేరుగాంచలేదు. వసతులుంటే వనాల్లోనే ఉండి హాయిని పొందే గుహలు తెలంగాణలో కూడా ఉన్నాయి. వీలైతే చందంపేట గుహల వైపు ఓ రౌండేసి రండి.. ఎంతటి ఆనందం పొందుతారో మీరే చూడండి..తెలంగాణ రాష్ట్రంలో ప్రకృతి అందాలకు కొదువే లేదు. ఎత్తైన కొండలు, గలగలపారే జలపాతాలు అడవుల సంగతైతే ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. వీటితో పాటు దర్శనీయ స్థలాలు చాలానే ఉన్నాయి. అందులో ముఖ్యమైనవి గుహలు . గుహలు అనగానే మనకు బొర్రా గుహలు , బెలుం గుహలు గుర్తొస్తాయి. తెలంగాణలో అద్భుతమైన కళాసంపద మాత్రమే కాదు అత్యద్భుతమైన శిలా సంపద కూడా ఉన్నది.




**చల్లని చందంపేట...** కృష్ణానదీ లోయలో నల్గొండ జిల్లా చందంపేట మండలంలో ప్రపంచంలోని కొన్ని దేశాల్లో మాత్రమే ఉండే అరుదైన గుహలున్నాయి. ఐస్‌లాండ్లోని ఒక అగ్నిపర్వతంలో కరిగి చిమ్మిన లావా వేడి,వేగాలకు ఏర్పడిన భూమికి 400అడుగుల లోతున వున్న దిహ్నుకగిగుర్ అనే గుహ ప్రకృతే స్వయంగా వేసిన హరివిల్లు రంగులతో ఏర్పడి ఉంది. నల్గొండ జిల్లా చందంపేట మండలంలోని కాచరాజుపల్లికి దగ్గర వున్న గుట్టల వరుసలో మునులగుహగా పేరున్న గాజుబేడం గుహ ఆక్వామెరీన్ (నీలి ఆకుపచ్చ) రంగుతో మెరిసిపోతు కనపడుతుంది. గుహలోకి ప్రవేశించే మార్గం విశాలంగా ఉంటుంది. కళ్ళుచెదిరే రంగులగోడలు, అంతస్తుల గుహలు మనల్ని అబ్బురపరుస్థాయి. ఈ మునుల గుహ లేదా భావోజి గుహలో ఏర్పడిన గుహాంతర్భాగాలు సొరంగాలుగా, అంతస్తులుగా చక్కగా చెక్కినట్టుగా రాతిగోడలు, అందమైన ఆకృతులు ఒకచోట ఎరుపు రంగు, మరొకచోట కొంచెం నారింజవర్ణం, గుహలో 90 శాతం ఆక్వామెరీన్(నీలి ఆకుపచ్చ)రంగుతో చాలా అందంగా కనపడుతున్నాయి. ఈ రాతిగోడలు ఇలా రంగులతో మెరిసిపోతున్నాయంటే అగ్నిపర్వతంలో లావా ప్రవాహంతో ఇట్లాంటి గుహలు ఏర్పడివుంటాయి. లావావేడికి కరిగిన వివిధ ఖనిజాలు కలిసిపోవడంతో ప్రాకృతికంగా గుహలగోడలకు ఈ రంగులు వచ్చి ఉంటాయి .ఈ గుహలోని రాళ్ళు ఖనిజసంపన్నమైనవి. ప్రభుత్వం వీటిని పరీక్షించి వీటిలోని ఖనిజాలను అన్వేషించాలి. అంతేకాదు దేశంలోనే అరుదైన ఈ గుహలకు మంచిదారులు వేసి విహార యాత్రాస్థలంగా రూపొందించాలి.ప్రభుత్వం దృష్టిపెడితే ప్రతిష్టాత్మకంగా మారడమే కాక రేపటి పర్యాటక సంపదకు కూడా మూలకారణం అయ్యే లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. గుహలోని మార్గాలను అన్వేషిస్తే అనేకమైన కొత్తసంగతులు, ఆశ్చర్యపరిచే చారిత్రక విశేషాలు బయటపడే అవకాశాలున్నాయి. సహజమైన అందాలు%ొా% పర్యాటకానికి అవసరమైన అన్ని హంగులనూ సొంతం చేసుకుంది చందంపేట మండలం.దేవరచర్లలోని పురాతన శివాలయంతో పాటు గాజు బేడం గుహలు, మునిస్వామి గుట్ట దగ్గర మునిస్వామి, ఏలేశ్వరంలో మల్లయ్యస్వామి ఆలయాలు పుష్కరాలకు వేదికలు. దేవరచర్ల సమీపంలోని మునిస్వామిగుట్టలో జలపాతం దగ్గరి శివలింగం ఆధ్యాత్మిక అనుభూతికి లోను చేస్తుంది. గాజు బెడం గుహలు కాచరాజుపల్లి అటవీప్రాంతంలో ఉన్నాయి. వైజాగ్ కాలనీ నుంచి కృష్ణానదిలో ప్రయాణిస్తే కొండల మధ్య కృష్ణా నది పరవళ్లు తీసే దృశ్యాలు పాపికొండలను తలపిస్తాయి.

**మైమరిపించే మైలారం...** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పాండవుల గుట్టకి చేరువలో ఉన్న మైలారం గుహలు లక్షల సంవత్సరాల నాటి ఆనవాళ్లకు, ప్రకృతి చెక్కిన అందాలకు ప్రతీకగా నిలుస్తున్నాయి. నల్లగుట్టలుగా పేరొందిన నల్లరాతి గుట్టలలో 3.5 కి.మీ. మేర ఈ సున్నపు గుహలు విస్తరించి ఉన్నాయి. ఇలాంటి గుహలు మన దేశంలో ఉత్తరాఖండ్, హర్యానా, మేఘాలయ, మధ్యప్రదేశ్ , చత్తీస్ ఘఢ్, అండమాన్-నికోబార్ దీవులలో ఉన్నాయి. తెలంగాణలో ఉన్న సున్నపు గుహలు ఇవొక్కటే కావడం విశేషం. న్లగుట్టల్లో గుహల లోపలికి సహజసిద్ధంగా ఏర్పడిన సొరంగాలు, ఆ సొరంగాల్లో రహస్య మార్గాలు ఉన్నాయి.గుహల పై భాగంలోని సున్నపురాతి పైకప్పుల నుండి సున్నపునీటితో జారిపడి గట్టిపడిన స్టాలక్టైట్స్ , వాటితో ఏర్పడిన వింతైన ఆకృతులున్నాయి. పరిసర ప్రాంతాల్లో ప్రకృతి సోయగాలు, ఎన్నో అపురూప దృశ్యాలు మనల్ని అబ్బురపరుస్తాయి. ఈ గుట్టలను ఆదిమానవుల ఆవాసాలుగా చరిత్రకారులు భావిస్తున్నారు. అందుకు నిదర్శనంగా ప్రాచీన శిలాయుగానికి చెందిన అనేక రాతి పనిముట్లు ఇక్కడ కనిపిస్తున్నాయి. ఈ గుహల్లో ఆర్కియన్ శిలలు ఉన్నాయి.కొన్నిచోట్ల గుహలు 10, 50, 100 అడుగుల విస్తీర్ణంతో, కొన్నిచోట్ల గుండ్రంగా, మరికొన్ని చోట్ల పొడవు గదుల్లా ఉన్నాయి. గుహ ప్రారంభంలో వెలుతురు ఉన్నప్పటికీ లోపలికి వెళ్తున్న కొద్దీ చిమ్మచీకటి కమ్ముకుంటుంది. అక్కడక్కడా గుట్ట పైభాగం నుంచి పడే సూర్యరశ్మి వల్ల గుహలో కాస్త వెలుతురు ఉంటుంది. గుహలో గుండుసూది వేసినా స్పష్టంగా వినిపించేంత నిశ్శబ్దం ఉంటుంది. గుహలో 20 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత, చల్లని గాలి ఉంటాయి. ఈ గుహల్లో సున్నపు రాతి నీళ్ళు జారిపడి అనేక ఆకృతులు ఏర్పడ్డాయి.

## హంపీకి వెళ్లినప్పుడు ఈ ఎలుగుబంట్ల

# అభయారణ్యాన్ని మర్చిపోవద్దు..!

హంపీకి సమీపంలో ఉండే దారోజీ ఎలుగుబంట్ల అభయారణ్యం గురించి తెలుసా..? బహుశా మనలో చాలా మందికి ఈ అరుదైన వన్యప్రాణి సంరక్షణ కేంద్రం గురించి తెలియకపోవచ్చు. దాని విశేషాలేంటో ఇక్కడ చదవండి.%హంపీ అంటే వెంటనే గుర్తొచ్చేది శ్రీ కృష్ణ దేవరాయల కాలం నాటి పురాతన ఆలయాలు, రాతి కట్టడాలే. దీంతో అది ఇప్పుడు ప్రముఖ పర్యాటక కేంద్రంగా, యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా మంచి గుర్తింపు దక్కించుకుంది. ఈ నేపథ్యంలోనే చాలా మంది పర్యాటకులు ఈ హంపీని సందర్శించడానికి ఆసక్తి చూపుతుంటారు. అయితే, అక్కడికి వెళ్లేవారిలో కొంత మంది మాత్రమే సమీపంలోని దారోజీ ఎలుగుబంట్ల అభయారణ్యాన్ని సందర్శిస్తారు. ఆ అభయారణ్యం గురించి చాలా మందికి తెలియకపోవడంతో కేవలం హంపీలోని చారిత్రక కట్టడాలను చూసి తిరిగొచ్చేస్తారు. ఒకవేళ మీరూ ఎప్పుడైనా హంపీకి వెళ్లాలనుకుంటే మీ ప్రయాణ జాబితాలో ఈ ఎలుగుబంట్ల అభయారణ్యాన్ని చూసి రావడం మర్చిపోవద్దు.


**కొంత మందికే అది తెలుసు..**

కర్నాటకలోని బళ్లారి జిల్లాలో ఉన్న దారోజీ ఎలుగుబంట్ల అభయారణ్యం ఆసియాలోనే మొట్టమొదటి ఎలుగుబంట్ల అభయారణ్యం. అక్కడున్న రాతి కొండల్లో ఎలుగుబంట్లతో పాటు మరిన్ని వన్యప్రాణులు సైతం ఆవాసం పొందుతుంటాయి. దీంతో ఈ ప్రాంతాన్ని వన్యప్రాణి సంరక్షణా కేంద్రంగా తీర్చిదిద్దారు. ఇది యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా ప్రసిద్ధి చెందిన హంపీ నగరానికి 15 కిలోమీటర్ల దూరంలోనే ఉంటుంది. దీంతో అక్కడికి వచ్చేవారిలో కొంత మంది ఈ ఎలుగుబంట్ల అభయారణ్యాన్ని సందర్శిస్తారు. మరికొంత మందికి అలాంటి ఒక ప్రత్యేకమైన వన్యప్రాణి అభయారణ్యం అక్కడ ఉందనే విషయం తెలియక కేవలం హంపీని మాత్రమే సందర్శించి తిరిగి వెళిపోతుంటారు.

**?అభయారణ్యం ఎలా ఉంటుందంటే..**

%ఈ అభయారణ్యం మొత్తం బండరాళ్లు, రాతి గుహలు, ఉద్గారాల్లో ఉంటుంది. దీంతో అక్కడ పెద్దగా వృక్షసంపద కనిపించదు. అయితే ఇక్కడ ఎలుగుబంట్లు, చిరుతపులులు, హైనాలు, నక్కలు, పాంగోలిన్లు వంటి వివిధ రకాల వన్యప్రాణులతో పాటు కొన్ని జాతుల పక్షులూ ఆవాసం పొందుతున్నాయి. మరోవైపు ఈ అభయారణ్యం ఏడాది పొడవునా తెరిచి ఉన్నా అక్టోబర్ నుండి మే వరకు మాత్రమే సందర్శించడానికి అనుకూలంగా ఉంటుంది.

ఆ సమయంలో వాతావరణం ఆహ్లాదకరంగా ఉండటంతో పాటు ఆయా వన్యప్రాణులను సైతం తేలిగ్గా చూసే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అయితే, ఇక్కడ చెప్పుకోవాల్సిన విషయం ఏమిటంటే సందర్శకులు ఆ అభయారణ్యానికి వెళ్లినప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలి.

**నియమ నిబంధనలు ఇవే..**

సందర్శకులు అభయారణ్యం లోపల ఎలాంటి తుపాకులు, పేలుడు పదార్థాలు లేదా ఇతర ప్రమాదకరమైన వస్తువులను తీసుకెళ్లరాదు.

అభయారణ్యం లోపల పెద్ద శబ్దాలు చేయడం, హారన్లు మొగించడం, పెద్ద సౌండ్‌తో మ్యూజిక్ ఏర్పాటు చేయడం వంటివి నిషేధం.

సందర్శకులు జంతువులకు ఆహారం అందివ్వడం, వాటిని రెచ్చగొట్టడం లేదా రాళ్లు విసరడం వంటివి చేయరాదు.

అభయారణ్యం లోపల పర్యాటకులు ధూమపానం, మద్యం పానం చేయడం కూడా పూర్తిగా నిషేధం.

సందర్శకులు వారి నిర్దేశిత ప్రాంతాల్లోనే ఉండాలి. అభయారణ్యం లోపల ఎల్లవేళలా గైడ్‌ల సూచనలు తప్పక పాటించాలి.

అభయారణ్యం లోపల ఫోటోగ్రఫీ అనుమతిస్తున్నా.. ఫ్లాష్ ఉపయోగించడం మంచిది కాదు. ఫ్లాష్ లేకుండా, జంతువులకు ఇబ్బంది కలిగించకుండా ఎన్ని ఫోటోలైనా తీసుకోవచ్చు.

**అక్కడికి ఎలా చేరుకోవాలి?**

రోడ్డు మార్గంలో ఈ అభయారణ్యానికి చేరుకోవాలంటే మొదట హంపీకి వెళ్లాలి. అక్కడి నుండి 15 కి.మీ దూరంలో ఈ అభయారణ్యం ఉంటుంది. మరోవైపు హంపీ, హొస్పేట్, బళ్లారి, హుబ్లీ వంటి నగరాల నుండి ట్యాక్సీ లేదా ప్రైవేట్ వాహనాల్లో వెళ్లొచ్చు. ఒకవేళ మీరు రైలులో వెళ్లాలనుకుంటే హొస్పేట్ సమీప రైల్వే స్టేషన్. అక్కడి నుండి 20 కి.మీ దూరంలో ఈ అభయారణ్యం ఉంటుంది. విమానంలో వెళ్లాలనుకుంటే హొస్పేట్ సమీపంలో ఉండే జిందాల్ విజయనగర్ విమానాశ్రయానికి చేరుకొని అక్కడి నుండి ట్యాక్సీలో వెళ్లొచ్చు. ఒకవేళ హైదరాబాద్ నుండి మీరు సొంత వాహనంలో వెళ్లాలనుకుంటే మహబూబ్‌నగర్, రాయిచూర్, సింధనూర్ మీదుగా హంపీకి వెళ్లొచ్చు. అది సుమారు 400 కి.మీ దూరం ఉంటుంది.

# యూరప్‌లోని ఆ రెండు దేశాలు ఉద్యోగులకు
# డిజిటల్ నోమాడ్ వీసాలను అందిస్తున్నాయి..





అమెజాన్‌లో తక్కువ ధరకే స్మూత్ స్క్రీన్, గొప్ప పెర్ఫార్మన్స్ చూపే టాప్ క్వాలిటీ టాబ్లెట్స్‌ను సొంతం చేసుకోండి కొవిడ్-19 చాలా మందికి తమవారిని దూరం చేసి ఎనలేని బాధను మిగల్చడమే కాకుండా కొంత మందికి వర్క్ పరంగా కొంచెం రిలీఫ్‌ని ఇచ్చిందనే చెప్పాలి. కరోనా కారణంగా ఐటీ కంపెనీలన్నీ దాదాపు ఉద్యోగులకు వర్క్ ఫ్రం హోమ్ ఆప్షన్ కల్పించింది. దీంతో చాలా మంది సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, ఆన్‌లైన్ వ్యవహారాలు చూసుకునేవారంతా ఇంటి నుంచే పని చేయడం మొదలెట్టారు. అయితే, ఇక్కడ కొంత మంది ఈ వర్క్ ఫ్రం హోమ్ అవకాశాన్ని కూడా తమకు నచ్చిన విధంగా ప్లాన్ చేసుకోవడం ప్రారంభించారు. కరోనా టైమ్‌లో ఇంట్లో నుంచే పనిచేసినా తర్వాత తమకు నచ్చిన చోటుకు వెళ్లి హాయిగా వర్క్ చేస్తూనే వెకేషన్ ట్రిప్‌లను ప్లాన్ చేసుకుంటున్నారు. అలా ప్రత్యేకంగా సెలవులు పెట్టకుండానే తమకు నచ్చిన ప్రదేశాన్ని చూసొస్తున్నారు. అలాంటి వారికే ఇప్పుడు యూరప్‌లోని రెండు దేశాలు డిజిటల్ నోమాడ్ వీసాలను జారీ చేస్తున్నాయి. దీంతో ఉద్యోగులు ఇకపై ఆయా దేశాలకు వెళ్లి మరీ తమ పనులు కొనసాగించుకోవచ్చు. ఆ విశేషాల గురించి పూర్తిగా తెలుసుకుందాం.

**డిజిటల్ నోమాడ్ వీసాలంటే..**

ఈ కొత్త వీసాల విధానంతో ఉద్యోగులు తమ సొంత దేశంలో కాకుండా ప్రపంచంలోని ఉత్తమ ప్రదేశాల్లో విహరిస్తూ పని చేసుకునే సౌలభ్యం ఉంటుంది. ఇది ఒక విధంగా చెప్పాలంటే వర్క్ ఫ్రం అదర్ కంట్రీస్‌గా చెప్పుకోవచ్చు. అందుకు అనుగుణంగానే అనేక దేశాలు ఎక్కువ మంది సందర్శకులను ఆకర్షించడానికి డిజిటల్ నోమాడ్ వీసాలను అందిస్తున్నాయి. తాజాగా ఆ జాబితాలో స్పెయిన్, పోర్చుగల్ చేరాయి. నివేదికల ప్రకారం 30 కన్నా ఎక్కువ దేశాలు పని చేసే నిపుణులకు, స్వయం ఉపాధి చేసుకునేవారికి ఈ 'డిజిటల్ నోమాడ్ వీసా'లను అందిస్తాయి. దీంతో సదరు వ్యక్తులు ఆయా దేశాల్లోని మారుమూల ప్రాంతాల నుండి కూడా పని చేసుకునేందుకు అనుమతిస్తారు. (

అయితే, డిజిటల్ నోమాడ్ వీసాలు పొందడం అంత సులువైన పనేంకాదు. అందుకు సంబంధించిన అర్హత ప్రమాణాలు చాలా కఠినమైనవనే చెప్పాలి. అందులో అతి ముఖ్యమైనది కనీస బ్యాంక్ బ్యాలెన్స్ కలిగి ఉండటం లేదా ఆయా దేశాలను బట్టి మారే నిర్దిష్ట ఆదాయాన్ని సంపాదించడం. ఉదాహరణకు పోర్చుగల్‌ను తీసుకుంటే.. ఆ దేశంలో కనీస వేతనం కన్నా పర్యాటకులు నాలుగు రెట్లు సమానమైన నెలవారీ ఆదాయాన్ని కలిగి ఉండాలి. అలా ప్రస్తుత కరెన్సీ ప్రకారం లెక్కిస్తే నెలకు ఆ3,040 పోర్చుగల్‌లో సంపాదిస్తే అది మనవద్ద సుమారు ?2.7 లక్షలు కలిగి ఉండాలి. అలా మీరు కూడా ఆ రెండు యూరప్ దేశాల్లో ఎక్కడైనా విహరిస్తూ వర్క్ చేసుకోవాలనుకుంటే అందుకు సంబంధించిన విషయాలను ఇక్కడ తెలుసుకోవచ్చు.

**స్పెయిన్ వీసా కావాలంటే..**

స్పెయిన్ అందించే డిజిటల్ నోమాడ్ వీసా పొందాలనుకుంటే వారు స్వయం ఉపాధి కలిగి ఉండాలి. అందుకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలు చూపించాలి. ఫ్రీలాన్సర్లు వారి పనికి సంబంధించిన రుజువులను, ఆర్థిక వనరులను చూపించాలి. అలాగే స్పెయిన్‌లో కాకుండా ఇతర దేశాల్లో ఉన్న కంపెనీల్లో పనిచేసే వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. వారికి రిమోట్‌గా పని చేయడానికి గల అనుమతులు ఉండాలి. స్పానిష్ సంస్థల నుండి గరిష్టంగా 20 శాతం సంపాదించే వారు కూడా ఈ వీసా పొందడం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే యూరోపియన్ యూనియన్ లేదా యూరోపియన్ ఎకనామిక్ ఏరియాలో నివసించని వారు, స్పెయిన్‌లో చట్టవిరుద్ధంగా నివసించని వ్యక్తులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు.

**అక్కడ ఎంతకాలం ఉండొచ్చు..**

ప్రస్తుతం స్పెయిన్ ఈ వీసాలను ఒక ఏడాది కాలవ్యవధితో అందిస్తోంది. అయితే, ఒక వ్యక్తి స్పెయిన్‌లో టూరిస్ట్ వీసాపై ఉన్నట్లయితే వారు అక్కడి నుండే మూడు సంవత్సరాల పాటు ఉండేందుకు కోసం దరఖాస్తు చేసుకోవాలి. ఆ తర్వాత వారి వీసాను ఐదు సంవత్సరాల వరకు పునరుద్ధరించుకునే వెసులుబాటు కల్పిస్తున్నారు. అది కూడా వారు ఏడాదిలో ఆరు నెలల పాటు స్పెయిన్‌లో ఉంటేనే అర్హులవుతారు.

?పోర్చుగల్ వీసా కావాలంటే..

ఇక పోర్చుగల్ %ణ%8 డిజిటల్ నోమాడ్ వీసా కోసం ఎవరైనా స్వయం ఉపాధి పొందేవారు, ఫ్రీలాన్సర్లు, వారి పనికి రుజువును చూపించుకోగల వ్యక్తులు దరఖాస్తు చేసుకోవచ్చు. రిమోట్‌గా పని చేయడానికి అనుమతి ఉండే ఉద్యోగులై ఉండాలి. పోర్చుగల్ బయట ఉన్న కంపెనీల్లో ఉద్యోగి ఎవరైనా అప్లై చేసుకోవచ్చు. అలాగే యూరోపియన్ యూనియన్ లేదా యూరోపియన్ ఎకనామిక్ ఏరియాలో నివాసం ఉండని వారు కూడా ఇందుకోసం దరఖాస్తు చేసుకోవచ్చు.

**అక్కడ ఎంత కాలం ఉండొచ్చు..**

పోర్చుగల్‌కు వలస వెళ్లాలని చూస్తున్న రిమోట్ కార్మికుల కోసం రెసిడెన్సీ పర్మిట్ కార్డ్ లేదా పాస్‌పోర్ట్ వీసాను అందిస్తోంది. అయితే, ఈ దేశం కూడా డిజిటల్ నోమాడ్ వీసాలను ఏడాది కాలవ్యవధితోనే అందిస్తోంది. మరోవైపు పర్మిట్ కార్డ్ రెండేళ్లపాటు చెల్లుబాటవుతుండగా దాన్ని మూడేళ్లకు పునరుద్ధరించుకునే వెసులు బాటు ఉంది. దీంతో మీరూ ఏదైనా కంపెనీలో పనిచేస్తూ భారీ జీతం పొందుతున్నవారైతే ఆలస్యం చేయకుండా ఈ వీసాలకు దరఖాస్తు చేసుకోవచ్చు.

## ఎంతకీ పెళ్లి కావడంలేదా?
# అక్కడికెళ్తే ఖాయం...



మహావిష్ణువు యొక్క 108 దివ్యదేశాలలో ఒకటిగా ప్రసిద్ధి చెందిన నిత్య కళ్యాణ పెరుమాళ్ దేవాలయం తమిళనాడు రాష్ట్రంలోని కాంచీపురం జిల్లాలో తిరువిడంద్రై ప్రాంతంలో ఉంది. ఇందులో మహా విష్ణువు నిత్య కళ్యాణ పెరుమాల్‌గా, లక్ష్మీదేవి కోమలవల్లిగా పూజలందుకుంటున్నారు. ఈ దేవాలయాన్ని ఎక్కువగా పెళ్లి కోసం ఎదురుచూస్తున్న యువతీయువకులు సందర్శిస్తుంటారు. ఈ దేవాలయానికి 1000 ఏళ్ల చరిత్ర ఉంది. ఇక్కడ కళ్యాణ పూజ చేసిన అనతికాలంలోనే తప్పకుండా వివాహం నిశ్చయమవుతుందని ప్రగాఢ విశ్వాసం ఉంది. స్థల పురాణం ప్రకారం.. త్రేతా యుగంలో మేఘనాథుడి కుమారుడు బాలి తన రాజ్యాన్ని న్యాయంగా పాలిస్తూ ఉన్నప్పుడు, మాలి, మాల్యవన్, సుమాలి అనే రాక్షసులు దేవతలపై యుద్ధం చేయడంలో సహాయం కోరి అతని వద్దకు రాగా, సహాయాన్ని నిరాకరిస్తాడు. దీంతో రాక్షసులు ఓడిపోతారు. మళ్లీ యుద్ధం చేయడం కోసం రాక్షసులు బాలిని సహాయం అడగగా ఈసారి సహాయం చేయడానికి ఒప్పుకుని యుద్ధంలో రాక్షసులను గెలిపిస్తాడు, కానీ బ్రహ్మహత్యా దోషాన్ని మూటగట్టుకుంటాడు. ఆ దోష నివారణకై బాలి ఇక్కడికి వచ్చి తపస్సు చేయగా, మహా విష్ణువు మెచ్చి వరాహ రూపంలో దర్శనమిస్తాడు. మహర్షి కుని, తన కుమార్తెతో సహా స్వర్గానికి చేరుకోవాలనే కోరికతో నారాయణుడి కోసం తపస్సు చేస్తాడు. కానీ కునికి మాత్రమే స్వర్గలోక ప్రవేశం లభిస్తుంది, ఆమె కుమార్తె వెళ్లలేకపోతుంది. నారద మహర్షి ఆ యువతి దగ్గరికి వచ్చి నీకు ఇంకా పెళ్లి కానందున ఇలా జరిగిందని చెప్పగా, తనను వివాహమాడమని వేరే మునులను కోరుతుంది. ఒక కలవ మహర్షిని పెళ్లాడి, 360 మంది ఆడపిల్లలకు జన్మనిస్తుంది. తన కుమార్తెలను వివాహమాడమని ప్రార్థిస్తూ కలవ మహర్షి నారాయణుడి కోసం తపస్సు చేస్తాడు. కానీ నారాయణుడు ప్రత్యక్షం కాడు. ఒకరోజు దివ్యదేశ యాత్ర చేస్తున్నాని చెప్పి వారి వద్దకు ఒక యువకుడు వస్తాడు. అతను నారాయణుడంత అందంగా కనిపించడంతో ముగ్ధుడైన కలవ మహర్షి తన కుమార్తెలను పెళ్లి చేసుకోమని కోరతాడు. ఆ యువకుడు అంగీకరించి రోజుకు ఒకరిని చొప్పున 360 రోజుల పాటు 360 మందిని పెళ్లి చేసుకుంటాడు. చివరి రోజున, తాను మరెవరో కాదు వరాహ రూపంలో ఉన్న నారాయణుడని నిజం చెప్పి, 360 మంది భార్యలను కలిపి ఒక స్త్రీమూర్తిగా చేసి తన ఎడమ తొడపై కూర్చోబెట్టుకుంటాడు. ఏడాదిలో అన్నిరోజులు వివాహం జరిగినందున ఈయనకు నిత్య కళ్యాణ పెరుమాళ్ అనే పేరు వచ్చింది. పెళ్లి విషయంలో సమస్యలు ఎదుర్కొంటున్న యువతులు ఇక్కడ కొలువై ఉన్న కోమలవల్లి అమ్మవారిని దర్శించుకుని, ప్రార్థిస్తే వెంటనే వివాహం నిశ్చయమవుతుందనే నమ్మకం ఇక్కడి ప్రజలలో ఎక్కువగా ఉండటంతో ఎప్పుడూ ఈ దేవాలయం యువతులతో కళకళలాడుతుంటుంది. ఈ దేవాలయం ఉదయం 6 గంటల నుండి 12 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 3 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు తెరిచి ఉంటుంది. చెన్నై నుండి ఈసిఆర్, మహాబలిపురం వెళ్లే బస్సులన్నీ తిరువిడంద్రై మీదుగా వెళ్తాయి.



# ఆంధ్రాలో మరో ఊటి.. ఎక్కడ?

ప్రకృతి అందాల మధ్య అందమైన జలపాతం తలకోన. శేషాచలం అటవీ ప్రాంతంలో వున్న ఈ జలపాతం సంవత్సరం తరబడి నీటి ప్రవాహం ఉధృతంగా ప్రవహిస్తూనే ఉంటుంది. ఎత్తైన కొండల నుంచి ఎగసిపడుతున్న ఈ జలపాతం అందాలు ప్రకృతికాంతకు మరింత సొబగులు అద్దుతున్నాయి. ఓ వైపు ఆకాశం అంచున వున్న కొండలను తాకుతున్న మేఘాలు, మరోవైపు చిరు జల్లల మధ్య జలపాతాన్ని సందర్శించడం ఓ అద్భుతమైన అనుభవం.చిత్తూరు జిల్లా శేషాచలం అడవుల్లో వున్న తలకోన జలపాతం ప్రత్యేకత మరే జలపాతానికి లేదు. బాకారాపేట నుంచి 25 కిలోమీటర్లు లోపలికి వెళితే మనకు దట్టమైన అడవుల మధ్య కనిపిస్తుంది తలకోన జలపాతం. జలపాతం కంటే ముందు మనకు దర్శనమిస్తాడు సిద్దేశ్వర స్వామి. పురాతన ఈదేవాలయంలో స్వామి వారిని దర్శించి మనం జలపాతం వద్దకు వెళ్ళచ్చు. జలపాతం సమీపం లోని అర కిలోమీటర్ వరకు రహదారి వున్నప్పటికి నడిచే వెళితే వచ్చే అనుభూతి మరింత ప్రత్యేకం.

ఎత్తైనా కొండల మధ్య నడుస్తు వెళుతుంటే మేఘాలు మనకు తాకినట్లు కనిపిస్తాయి. అక్కడక్కడ చిన్న చిన్న వాగులు దాటుతు వెళ్ళడం మరింత ప్రత్యేకం. జలపాతానికి దగ్గరలోను మనకు లోయ పక్కన మార్గం కనిపిస్తుంది. నడిచి వెళ్ళాల్సిన దారి. ఇక్కడ నుంచి మనం జలపాతం వద్దకు వెళుతుంటే మనకు లోయలోంచి హోరున నీరు ప్రవహిస్తున్నశబ్ధం చెవులకు ఇంపుగా వుంటుంది. అటు వెళుతున్నప్పుడు అందమైన చెట్లతో పాటు మనలను ఇబ్బంది పెట్టే కోతులు కూడా వుంటాయి. అంతేకాకుండా వందల అడుగుల ఎత్తైన చెట్లు కనిపిస్తాయి. వీటన్నింటి మధ్య మనం జలపాతం వద్దకు చేరితే అద్భుతమైన అందాలు కనువిందు చేస్తాయి. జలపాతం మొదటి ప్రాంతం దాటి రెండవ ప్రాంతం వద్దకు వెళ్ళడం కొంచెము ప్రమాదకరంగా వున్నప్పటికి అక్కడికివెళితే మరింత అనుభూతిని ఇస్తుంది. జలపాతం వంద అడుగుల ప్రవాహం అక్కడ వుంటుంది. ఇక్కడ జలపాతం దూకుడు ఎక్కువగా వుంటుంది. అయినప్పటికి సాహస వంతులైన యువకులు మాత్రం అక్కడి చేరు జలపాతం దూకుడు కంటే తామే బలమైన వారమంటుం టారు.

తలకోనలో తెలుగు, తమిళ చిత్రాల షూటింగ్స్ జరుగుతుంటాయి.అప్పట్లో ప్రముఖ తమిళ డైరక్టర్లు తమ సినిమాలను ఈనెల కోనలో చేసారు. ప్రస్తుతం తమిళ చిత్రాల షూటింగ్స్ ఇక్కడ రెగ్యులర్‌గా జరుగుతుంటాయి. తలకోన అందాలను చూడటానికి ప్రతిరోజు వందల సంఖ్యలో వస్తుంటారు. అయితే శని,అది,సోమ వారాలలో అయితే ఇది వేలకు చేరుకుంటుంది.

# ప్రపంచంలో ఇంత అందమైన నది మరొకటి లేదు..



దక్షిణ అమెరికా ఖండంలోని కొలంబియా దేశంలో ఉన్న ఈ నదిని ఖనిజాల గని అని పిలుస్తారు. ఈ నది రంగును చూసి పర్యాటకులు మంత్రముగ్ధులు అవుతుంటారు. ఆ ప్రాంతంలో మకరేనియా క్లేవిగెరా అనే నీటి మొక్కలు ఎక్కువగా పెరుగుతాయి. వీటి వల్లే ఆ నది రంగు అలా ఉంటుందని స్థానికంగా ఉండే టూరిస్ట్ గైడ్ ఒకరు అంటున్నారు. వివిధ రంగుల్లో పర్యాటకులకు కనువిందు చేస్తున్న ఈ నది పేరు 'కనో క్రిస్టలీస్'. 'రెయిన్‌బో రివర్' అని కూడా పిలుస్తారు. ఈ ప్రాంతానికి లక్షల ఏళ్ల చరిత్ర ఉంది. దీనినే 'షీల్డ్ ఆఫ్ గయానా'గా అభివర్ణిస్తారు. ఈ నది రంగు గురించి అనేక వాదనలు ఉన్నాయి. రాళ్లలో ఖనిజాలు ఉండడం వల్ల ఆ రంగు వచ్చిందని కొందరు అంటారు. అంతేకాకుండా ఖనిజాలతో పాటు రాళ్లు కూడా ఎక్కువగా ఉండడం వల్ల ఇక్కడ మొక్కలు ఎక్కువ ఎత్తు పెరగలేవని చెబుతున్నారు. ఈ మొక్కలు ఏడాదికి కేవలం ఒక సెంటీమీటర్ మాత్రమే పెరుగుతాయి. భూమిలోని ఖనిజాలకు అనుగుణంగా ఈ పూల రంగు ఉంటుంది. అమెజాన్ అడవి, ఆండియన్ పర్వత శ్రేణులు, ఒరినోకియా మైదాన ప్రాంతం ఇక్కడే కలిసి ఉన్నాయి. నీటి మొక్కలు పెరిగే ఈ ప్రాంతంలో వేర్వేరు జోన్‌లు ఉన్నాయి. గతంలో ఈ నదిని ప్రమాదకరమైన ప్రాంతంగా భావించేవారు. ప్రస్తుతానికి మాత్రం దీనిని మరింత అభివృద్ధి చేసి, గొప్ప పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దితే బాగుంటుందని పర్యాటకులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

ఈరోజు తెలంగాణ ప్రజల ఆయుధం..



# మాస్ మసాలాలకే శ్రీలీల పెద్ద పీఠ!





యంగ్ బ్యూటీ శ్రీలీల టాలీవుడ్ లో ఫుల్ స్వింగ్ తో దూసుకుపోతుంది. సీనియర్..జూనియర్స్ స్టార్స్ అంటూ ఎవర్నీ విడిచిపెట్టడం లేదు. ఏ హీరోతో ఛాన్స్ వచ్చినా సై అని ముందుకెళ్లిపోతుంది. ఓవైపు హీరోయిన్ గా నటిస్తూనే మరోవైపు సిస్టర్ రోల్స్..సెకెండ్ లీడ్ లంటూ కెరీర్ ని పరుగులు పెట్టిస్తుంది. అమ్మడి తాజా లైనప్ చూస్తే అంతా షాక్ అవ్వాల్సిందే. తెలుగులో ఏ భామ లేనంత బిజీగా ఉంది. డే బై డే సొగసరికి మార్కెట్లో మాస్ ఫాలోయింగ్ అంతకంతకు పెరిగిపోతుంది.తాజాగా ఈ అంశంపై ప్రశ్నించగా ఆసక్తికర సమాధానం ఇచ్చింది. కమర్శియల్ సినిమాల్లో ఉండే మాస్ సన్నివేశాలు చాలా ఆసక్తిగా ఉంటాయి. అలాంటి సినిమాలు చూడటం అంటే చాలా ఇష్టం. ఇక నటించే ఛాన్స్ నా వరకూ వస్తే విడిచి పెడతానా? వెంటనే సైన్ చేసేయను' అని బధులిచ్చింది.

దీన్ని బట్టి మాస్ కంటెంట్ని అమ్మడు ఏ రేంజ్ లో ఆస్వాదిస్తుందో చెప్పొచ్చు. పిట్ట చిన్నదైనా కూత ఘనం అన్న మాదిరి దూసుకుపోతుంది. అలాగే హీరోలందరితో కలిసి నటించడం గొప్ప ఎక్స్ పీరియన్స్ గా రివీల్ చేసింది.'నటించిన ప్రతీ హీరో నుంచి ఏదో ఒకటి నేర్చుకుంటాను. ఏ హీరో ప్రత్యేకత వారికుంది. వారి నుంచి సీక్రెట్ గా టెక్నికులు అడిగి తెలుసుకుంటాను. కొత్త వాళ్లతో పనిచేసే కొద్ది చాలా విషయాలు తెలుస్తున్నాయి. నేను ఇంకా మంచి సినిమాలు చేయాలి. జీవితంలో వెనక్కి తిరిగి చూసుకుంటే మంచి సినిమాలతో కూడిన విజయాలు కనిపించాలి. నేను చేసే ప్రతీ సినిమా ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోవాలి.

నటులు కావాలన్న ప్రతీ ఒక్కరిని పరిశ్రమ ఆకర్షిస్తుంది. మంచి దారి చూపిస్తుంది. సినీ కలల్ని సాకారం చేసుకునే వారికి ఇది సరైన స్థలం. ఇందులో నేను భాగం కావడం సంతోషంగా ఉంది 'అని అంది. రష్మిక మందన్న తర్వాత అంత వేగంగా పాపులర్ అయిన బ్యూటీగా శ్రీలీల కనిపిస్తుంది. నటిగా కొంతవరకూ సక్సెస్ అయితే తనదైన మార్క్ చలాకీతనంతో వ్యక్తిగతంగా ప్రేక్షకులకు మరింత దగ్గరైంది.

# రోడ్డుపై బిబి బ్యూటీ అందాల విందు



హిందీ బిగ్ బాస్ సీజన్ 16లో పాల్గొన్న ముద్దుగుమ్మ సౌందర్య శర్మ. ఈ అమ్మడు సోషల్ మీడియా లో అందాల ఆరబోత తో ఆకట్టుకుంది. 2017 లో రొమాంటిక్ రాంచీ డైరీస్ సినిమా తో ఇండస్ట్రీలో అడుగు పెట్టింది. అంతకు ముందు మోడల్ గా పలు కార్యక్రమాల్లో కనిపించింది.జారండ్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ లో బెస్ట్ డెబ్యూటెంట్ అవార్డు ను సొంతం చేసుకుంది. జీ సినీ అవార్డుల కు కూడా నామినేట్ అయింది. చేసిన సినిమాలు తక్కువే అయినా కూడా ఈ అమ్మడు సోషల్ మీడియా ద్వారా మంచి పాపులారిటీ ని సొంతం చేసుకున్న విషయం తెల్సిందే.తాజాగా ఈ అమ్మడు సోషల్ మీడియా లో షేర్ చేసిన ఫోటోలు అందరి దృష్టి ని ఆకర్షిస్తున్నాయి. రోడ్డు పై ఉన్న ఒక బుక్ స్టాల్ వద్ద ఈ అమ్మడు అందాల విందు చేస్తూ బుక్ చేత పట్టుకుని ఫోటో లకు ఫోజ్ ఇచ్చింది. దాంతో ఈ అమ్మడి ఫోటోలు వైరల్ అవుతున్నాయి. నడుము మరియు నాభి అందాలతో ఈ అమ్మడు ఓ రేంజ్ లో ఆకట్టుకుంది. అంతే కాకుండా ఈ అమ్మడి యొక్క స్కిన్ షో ఇంతకు ముందుతో పోల్చితే ఇంకాస్త పెరిగింది అనే టాక్ కూడా మొదలు అయ్యింది. మొత్తానికి రోడ్డు పై బిబి బ్యూటీ పిక్స్ పిచెక్కిస్తున్నాయి.



# సెట్టయిన 'స్వై'.. ఫినిషింగ్ టచ్‌లో నిఖిల్

టాలీవుడ్ మోస్ట్ టాలెంటెడ్ యంగ్ హీరోల్లో నిఖిల్ పేరు ముందు వినపడుతుంది. అందరిలా మూస పద్దతి లో కాకుండా ఆయన ఎంచుకునే సినిమాలు చాలా భిన్నంగా ఉంటాయి. డిఫరెంట్ జోనర్స్ మూవీ ని ఎంచుకొని తన కెరీర్ లో ముందుకు దూసుకుపోతున్నాడు. ఇటీవల కార్తికేయ2 సినిమా తో హిట్ కొట్టిన ఆయన స్వై మూవీ తో ప్రేక్షకుల ముందుకు రావడాని కి రెడీ అయిపోయాడు. నిఖిల్ ఇండస్ట్రీ లోకి అడుగుపెట్టి చాలా కాలం అవుతన్నా ఇప్పటి వరకు ఆయన పేరు ఏ వివాదం లోనూ వినపడింది లేదు. అలాంటిది తొలిసారి స్వై వీ కోసం ఆయనకు నిర్మాతల కు మధ్య చిన్న డిస్టర్బెన్స్ వచ్చినట్లు తెలుస్తోంది.అయితే ఈ డిస్టర్బెన్స్ ప్రస్తుతం క్లియర్ అయినట్లు తెలుసతోంది. నిర్మాతలు తమ పట్టువిడవకపోవడంతో నిఖిల్ కాస్త తగ్గినట్లు సమాచారం. గత రాత్రి ఆయన మూవీ షూటింగ్ కి హాజరయ్యారట. పెండింగ్ లో ఉన్న మూవీ షూటింగ్ ని ఆయన పూర్తి చేస్తున్నట్లు వార్తలు వచ్చాయి. ఆ పెండింగ్ షూటింగ్ పూర్తైన తర్వాత మూవీ ని ర్యాప్ చేయనున్నారు.

అసలు నిర్మాత తో అభిప్రాయ బేధాలు ఈ మూవీ విడుదల తేదీ విషయం లోనే రావడం విశేషం. ఈ మూవీ రిలీజ్ ఎలాగైనా ఈ నెల 29న విడుదల చేయాలని నిర్మాతలు పట్టుపడుతుంటే లేదు కొంత కాలం వాయిదా వేయాల ని నిఖిల్ కోరారట. ఈ విషయం లోనే వారి మధ్య విభేధాలు తలెత్తాయనే ప్రచారం జరిగింది. ఈ సినిమా షూటింగ్ పెండింగ్ లో ఉందని పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి కాలేదని వార్తలు వినపడుతున్నాయి. అందుకే నిఖిల్ ఈ చిత్రాన్ని తదుపరి తేదీకి వాయిదా వేయాలని కోరారట.అయితే నిర్మాతలు అందుకు అంగీకరించలేదు.ముందు గానే మూవీ డేట్ అనుకున్నారు కాబట్టి ఈ క్రమంలో అమేజాన్ కి ఓటీటీ రైట్స్ అమ్మేశారట. అందుకే నిర్మాతలు వాయిదా వేయడానికి అంగీకరించడం లేదు. వారు వ్యాపార కోణంలో ఆలోచిస్తున్నారు. కాబట్టి నిర్మాతల కు కూడా వెనక్కి తగ్గడం లేదు. వాయిదా వేస్తే నష్టం వస్తుందని వారు భయపడుతున్నారు. దీంతో ఆ విషయం లో వారి మధ్య అభిప్రాయ బేధాలు వచ్చినట్లు ప్రచారం జరిగింది. కానీ ఇప్పుడు ఈ వివాదానికి పులిస్టాప్ పడిపోయింది.మరి నిర్మాత హీరో నిఖిల్ కి మధ్య సయోధ్య ఎలా కుదిరిందో తెలీదు. కానీ ఎట్టకేలకు నిఖిల్ కాస్త వెనక్కి తగ్గి షూటింగ్ లో పాల్గొంటున్నారు. ఆయన త్వరగా తన పార్ట్ ఫినిష్ చేసినా ఈ మూవీ అనుకున్న తేదీకి వస్తుందనే గ్యారెంటీ లేదు. ఎందుకంటే షూటింగ్ తర్వాత డబ్బింగ్ ఎడిటింగ్ పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఉన్నాయి. మూవీ విడుదల తేదీకి పెద్దగా సమయం లేకపోవడంతో మరి అనుకన్న సమయానికి ఆ పనులు పూర్తౌతాయే లేదో అని చూడాలి. అన్నీ పూర్తి అయితేనే జూన్ 29న మూవీ రిలీజ్ అవుతుంది.

# బర్త్ డే స్పెషల్ అదుర్స్



ప్రభాస్ హీరో గా రూపొందుతున్న భారీ చిత్రాల్లో ప్రాజెక్ట్ కే సినిమా ఒకటి. మహానటి దర్శకుడు నాగ అశ్విన్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా లో హీరోయిన్స్ గా బాలీవుడ్ స్టార్స్ దీపికా పదుకునే మరియు దిశా పటానీ నటిస్తున్న విషయం తెల్సిందే. ఆ మధ్య దీపికా ప్రీ లుక్ రివీల్ చేశారు.. తాజాగా దిశా పటానీ యొక్క ప్రీ లుక్ ను విడుదల చేశారు.దిశా పటానీ యొక్క బర్త్ డే సందర్భంగా బ్లాక్ అండ్ వైట్ లో దిశా పటానీ యొక్క కళ్లు మాత్రమే చూపిస్తూ ప్రాజెక్ట్ కే లోని ఆమె లుక్ ను కాస్త రివీల్ చేశారు. ప్రభాస్.. దీపికా పదుకొణె మరియు అమితాబచ్చన్ ల మాదిరిగా పుట్టిన రోజు సందర్భంగా దిశా పటాని యొక్క ప్రీ లుక్ ను రివీల్ చేయడంతో సినిమా పై మరింతగా అంచనాలు పెంచారు.ఈ సినిమా లో దిశా పటాని పాత్ర ఏంటి అనేది అందరి లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ప్రాజెక్ట్ కే సినిమా పై ఉన్న అంచనాలు అంతకంతకు పెరుగుతూనే ఉన్నాయి. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమా ను వైజయంతీ మూవీస్ బ్యానర్ పై అశ్వినీ దత్ నిర్మిస్తున్నారు. వైజయంతీ మూవీస్ సంస్థ 50 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో రాబోతున్న ఈ సినిమా గురించి ఇండస్ట్రీ లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. టైమ్ ట్రావెల్ కాన్సెప్ట్ తో రూపొందుతున్న ఈ సినిమా పాన్ వరల్డ్ మూవీ అంటూ ప్రచారం జరుగుతోంది.